TIMES OF VARTHA (19-06-2025)MA_nelgiri main pages (13-02).qxd 6/19/2025 6:27 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజాల దాసు

తెలంగాణ గురువారం, 19 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 326 పేజీలు 08 వెల : 6/-


# బనకచర్లను ఆపేయాలి

## కేంద్రాన్ని కోరాలని అఖిలపక్షంలో తీర్మానం

వాడివేడిగా అఖిలపక్ష ఎంపీల భేటీ

కేసీఆర్‌పై సీఎం రేవంత్ తీవ్ర వ్యాఖ్యలు

తప్పుపట్టిన బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

మీటింగ్ నుంచి వాకౌట్

కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్న బీజేపీ ఎంపీలు

గోదావరిపై పెండింగ్ ప్రాజెక్టులు ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్న

గైర్హాజరైన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్

చంద్రబాబును ఎలా అడ్డుకోవాలో తెలుసన్న సీఎం రేవంత్‌రెడ్డి

మంత్రి ఉత్తమ్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్‌పై జరిగిన అఖిలపక్ష ఎంపీల సమావేశం వాడివేడిగా జరిగింది. ముఖ్య మంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బనకచర్ల వల్ల రాష్ట్రానికి ఏర్పడే నష్టాన్ని వివ రించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లా డారు. మాజీ సీఎం కే చంద్రశేఖరరావు హయాం లోనే ఈ ప్రాజెక్ట్‌కు అంకురార్పణ జరిగిందన్నారు. ఈ వివాదానికి బీఆర్ఎస్‌పార్టీనే కారణమంటూ ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడికి కేంద్రంలో పలుకుబడి ఉన్నా, దాన్ని ఎలా అడ్డుకోవాలో తమకు తెలుసని వ్యాఖ్యా నించారు. సీఎం వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అక్రమ ప్రాజెక్ట్‌పై మాట్లాడతామని చెప్పి, రాజకీయ ప్రసంగం చేయడం ఏంటని ప్రశ్నించారు. ప్రాజెక్ట్ నిర్మాణం, ప్రభుత్వం చేపట్టాలను కుంటున్న చర్యల వరకే పరిమితం అయితే బాగుం టుందని సూచించారు. తమ నాయకుడు కేసీఆర్ పై ఆరోపణలు, నిందలు వేసి నందుకు నిరసనగా సమావేశం నుంచి వాకౌట్ చేస్తున్నట్టు ప్రకటించి బయటకు వెళ్లిపోయారు. బీజేపీ తరఫున ఆపార్టీ ఎంపీలు డీకే ఆరుణ, రఘునందన రావు హాజరయ్యారు. రాష్ట్రానికి నష్టం జరిగితే ఊరుకోబోమనీ, సమస్యను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. గోదావరిపై పెండింగ్ ప్రాజెక్టుల్ని సకాలంలో ఎందుకు పూర్తిచేయలేక పోయారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మీటింగ్‌కు కాంగ్రెస్ ఎంపీలతో పాటు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ లను కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. వారిరువురూ గైర్హాజరయ్యారు. సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి సచివాల యంలో విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలోనే గోదావరి -బనకచర్లకు అంకురార్పణ జరిగిందన్నారు. 2019 అక్టోబరులో కేసీఆర్, జగన్ కలిసి గోదావరి జలాలను రాయల సీమకు తరలించడంపై చర్చించు కున్నారని తెలిపారు. రాయలసీమకు గోదావరి జలాల తరలింపులో సహకరిస్తామని కేసీఆర్ అన్నట్టు వారి సొంత పత్రిక లో రాశారని గుర్తుచేశారు. రాజకీయాలు ఎలా ఉన్నా రైతుల విషయంలో రాజీపడేది లేదన్నారు. బనకచర్ల వ్యవహారంపై ఏలా ముందుకెళ్లాలనే అంశంపై విపక్షాలతో చర్చించామ న్నారు. తెలంగాణకు గోదావరి, కృష్ణా నదులే జీవనాధార మనీ, రాష్ట్ర ప్రభుత్వా నికి రైతుల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. 2016, సెప్టెంబరు 21న కేంద్ర ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహించిందన్నారు.

మిగతా 8లో..


గాజర్ల రవి అలియాస్ గణేష్


అరుణ

# మావోయిస్టులకు మరో దెబ్బ..

ఏపీలో ముగ్గురు కీలకనేతల హతం

మృతుల్లో తెలంగాణవాసి రాజు..

సుక్మా జిల్లాలో మరో ఇద్దరు మృతి

**అమరావతి:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో భాగంగా మావోయిస్టులకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో బుధవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు సీనియర్ మావోయిస్టు నేతలు ప్రాణాలు కోల్పోయారు. ఆంధ్రప్రదేశ్ గ్రేహౌండ్స్, సీఆర్‌పీఎఫ్, ఛత్తీస్‌గఢ్ పోలీసులు జరిపిన సంయుక్త ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు, ఆంధ్ర-ఒడశా సరిహద్దు ప్రత్యేక జోన్ కమిటీ కార్యదర్శి గజర్ల రవి అలియాస్ ఉదరు, ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యురాలు, తూర్పు డివిజన్ కార్యదర్శి వెంకట లక్ష్మీ చైతన్య అలియాస్ అరుణతో పాటు మరో నాయకుడు అంజు హతమయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో మారేడుమిల్లి, రంపచోడవరం మధ్య ఉన్న కింటుకూర గ్రామ సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలంలో ఉన్న 16 మంది మావోయిస్టులకు, దళాలకు మధ్య 25 నిమిషాల పాటు ఎదురు కాల్పులు జరిగాయని పోలీసు వర్గాలు తెలిపాయి. కాల్పులు ఆగిపోయిన తర్వాత ఆ ప్రదేశం నుంచి భద్రతా దళాలు మూడు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. పారిపోయిన మిగిలిన మావోయిస్టుల కోసం అటవీ ప్రాంతంలో గాలింపు కొనసాగుతోంది. ఇదిలావుండగా సుక్మా జిల్లాలో ఛత్తీస్‌గఢ్ సరిహద్దు సమీపంలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. సంఘటనా స్థలం నుంచి రెండు ఏకే-47 తుపాకులను స్వాధీనం చేసుకున్నారు. అక్కడ కూడా కూంబింగ్ కొనసాగుతోంది.



# వాసాలమర్రిలో అర్హులందరికీ ఇండ్లు

కెసిఆర్ దత్తత గ్రామంలో నేడు మంజూరు పత్రాల పంపిణీ

మంత్రి పొంగులేటి వెల్లడి

ఎర్రవెల్లి ఫాంహౌస్ కోసం వాసాలమర్రిలో ఇండ్లు కూల్చేశారని వ్యాఖ్య ఇండ్లు కోల్పోయిన వారందరికీ ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటన

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
భువనగిరిజిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇళ్ల నిర్మాణం పేరుతో మాజీ సిఎం కెసిఆర్ చేతిలో మోస పోయిన ప్ర జలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుం దని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం మంత్రి ఓ ప్రకటనను విడుదల చేశారు. వాసా లమర్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు 20 20 నవంబర్ 1వ తేదీన ముఖ్యమంత్రి హోదా లో కెసిఆర్ ప్రకటించినట్లు మంత్రి గుర్తు చేశా రు. 2021 జూన్ 22వ తేదీన గ్రామసభ నిర్వ హించి స్థానికులతో సహపంక్తి భోజనం చేశా రని, బంగారు వాసాలమర్రిగా అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి ఇస్తానని కెసిఆర్ హామీ ఇచ్చారన్నారు. కానీ, వాస్తవంగా ఆరోజు నుంచి ముఖ్యమంత్రి పదవి దిగిపోయే వరకు కెసిఆర్ వాసాలమర్రి వైపు కన్నెత్తి చూడలేదన్నారు. ఫాంహౌస్‌కు వెళ్లడానికి రోడ్డు విస్తరణ కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇళ్లను కూల్చివేసి నిలువ నీడ లేకుండా చేశారని పొంగులేటి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు కోల్పోయిన బాధితులు తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు వాసాలమర్రి దేవుడెరుగు ఉన్న ఇళ్లను కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. వాసాల మర్రిలో అర్హులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు ఇవ్వబోతుందని, ఇప్పటికే అర్హులను గుర్తించామని ఆయన తెలిపారు. అర్హులైన 205 మందికి ఈ ఇళ్లను మంజూరు చేశామని, దీనికి సంబంధించిన మంజూరు పత్రాలను గురువారం స్వయంగా తాను అందచేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. దేశానికి దశ దిశ చూపిస్తానని ప్రగల్భాలు పలికిన కెసిఆర్ దత్తత గ్రామ ప్రజలకు పంగనామాలు పెట్టారని ఆయన ఎద్దేవా చేశారు.

# బైబిల్ మీద ఒట్టు ట్యాపింగ్ పచ్చినిజం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
తెలంగాణలో తనను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకు ఫోన్ ట్యాపింగ్ జగన్, కేసీఆర్ ఇద్దరు కలిసి ఫోన్ ట్యాపింగ్ స్కెచ్ వేశారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. బైబిల్ మీద ప్రమాణం చేసి చెబుతున్నానని, ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం అని, తన ఫోన్, తన భర్త, కుటుంబ సభ్యులను ట్యాపింగ్ చేశారని షర్మిల తెలిపారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ విషయంలో దర్యాప్తు ముమ్మరం చేయాలని షర్మిల కోరారు. రెండు రాష్ట్రాల సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణ వేగవంతం చేయాలని షర్మిల కోరారు. అనాడు జగన్, కేసీఆర్ మధ్య ఉన్న సంబంధం చూసి రక్త సంబంధం కూడా చిన్నబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు వైవీ సుబ్బారెడ్డే స్వయంగా చెప్పారని, ఆనాడు ట్యాపింగ్ జరిగిన ఓ ఆడియోను తనకు వినిపించారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మన్నా వస్తానని షర్మిల స్పష్టం చేశారు. జగన్ తన సొంత మేనల్లుడు, మేన కోడలు ఆస్తి కాజేసే అంశంలో సుబ్బారెడ్డితో అబద్ధాలు చెప్పించారని షర్మిల ఆరోపించారు. ఇలాంటి పరిస్థితిలో వై.వీ సుబ్బారెడ్డి ఒప్పుకుంటాడు అనుకోను..ఫోన్ ట్యాపింగ్ విషయంలో విచారణకు ఎక్కడికైనా వస్తా..ఏ విచారణను అయినా ఎదుర్కొంటానని వైఎస్ షర్మిల అన్నారు.



# 'బ్రహ్మోస్'ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయండి

బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధులను కోరిన సీఎం రేవంత్

సానుకూలంగా స్పందించిన సంస్థ ఎండీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :
బ్రహ్మోస్ ఏరో స్పేస్‌ను హైదరాబాద్‌కు విస్తరించాలని, ఇక్కడ పెట్టుబడులు పెట్టాలని ఆ సంస్థ ప్రతినిధులను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఇప్పటికే హైదరాబాద్‌లో రక్షణ రంగానికి సంబంధించి అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఉన్నాయని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రతినిధి బృందం, మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసింది. తదితరులు సీఎంను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ బ్రహ్మోస్ ఏరోస్పేస్ విస్తరణకు తెలంగాణను ఎంచుకోవాలని, ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని సీఎం చెప్పారు. ఈ ప్రతిపాదనకు బ్రహ్మోస్ ఎండీ జైతీర్థ్ జోషి సానుకూలంగా స్పందించారని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# ఊరికో బస్సు.. ఇంటికో దీపం..

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ

నూతన ఆర్టీసీ రూట్‌లను ప్రతిపాదించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్
ఊరికో బస్సు... ఇంటికో దీపం అనే నినాదంతో పని చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర పట్టణంలో 10 కోట్ల రూపాయలతో చేపట్టిన బస్ స్టాండ్ నిర్మాణ పనులకు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 1987 లో మొదలైన మధిర డిపో అంచెలంచెలుగా ఎదిగిందన్నారు. 1978 లో మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఊరికి ఒక బస్సు ఇంటికి ఒక దీపం అనే స్లోగన్ తో ప్రభుత్వం ఏర్పాటు జరిగిందని అన్నారు. ఆర్టీసీని ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని, గత పాలకుల వివక్షను అధిగమిస్తూ నేడు ఆర్టీసీ బాగు పడుతుందన్నారు. సామాన్యులకు రవాణా సౌకర్యం కల్పించే వేదిక ఆర్టిసి మాత్రమేనన్నారు. 10 సంవత్సరాల గత ప్రభుత్వ

మిగతా 8లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 13-06-2025
2

## ఆర్టీసి కార్మికుల పై ఉన్న కేసులను ఎత్తివేయాలి...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఉద్యమంలో ఆర్టిసి కార్మికులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలని బోధన్ ఆర్టీసి కార్మికులు కోరారు.సకల జనుల సమ్మె లో భాగంగా 2019 సంవత్సరంలో 52 రోజులపాటు జరిగిన ఆర్టీసీ సమ్మె సందర్భంగా కార్మికుల పై కేసులు నమోదు చేశారు. ఇప్పటికి బోధన్ కోర్టు చుట్టూ తిరుగుతున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని కేసులు ఎత్తివేస్తామని ఇచ్చిన ఎన్నికల హామీని కాంగ్రెస్ నాయకులు సైతం మరచి పోయారని అన్నారు.వెంటనే కేసులు ఎత్తివేసి ఆర్టీసీ ఉద్యోగస్తులకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్టిసి జేఏసీ కన్వీనర్ సంజీవ్ రెడ్డి,నాయకులు సుదర్శన్,దయానంద్, బేబీ రాణి, మంజుల తదితరులు ఉన్నారు.

## మందులను ఉచితంగా అందించిన మెజిస్ట్రేట్...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ హోమియోపతి వైద్యశాలకు బోధన్ రెండవ జ్యూడిషియల్ న్యాయమూర్తి శేష తల్ప సాయి మందులను అందజేశారు.ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కు మందుల కొరకు వచ్చే రోగులకు మందుల కొరత ఉందని ఫార్మసిస్ట్ న్యాయ మూర్తికి వివరించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా హోమియో మందుల కొరత ఉండడంతో ఫార్మసిస్ట్ విజయలక్ష్మి అభ్యర్థన మేరకు న్యాయమూర్తి శేషతల్ప సాయి తన మిత్ర బృందం కలిసి సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులను తమ సొంత ఖర్చుతో కొనుగోలు చేసి ఆసు పత్రికి అందజేశారు.

## రైతు భరోసాతో అన్నదాత ల హర్షం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ వానాకాలం కొంత సాగుకు రైతన్నలకు రైతుభరోసా కల్పించి రైతన్నలకు ఆసరా గా నిలిచిందని ఆయన అన్నారు. ఎకరాకు 6000 చొప్పున సంవత్సరానికి 12 వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేస్తూ, రైతు శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. తొమ్మిది రోజుల్లో అందరికీ భూమి కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించారని సంతోషం వ్యక్తం చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ నూతనంగా ఎన్నిక కాబోతున్న ఉప సభాపతి డాక్టర్ రామచంద్రనాయక్ ఆశీస్సులతో, పెద్దలు రావుల రాంరెడ్డి ఆధ్వర్యంలో చిన్న గూడూరు మండల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వారు తెలిపారు. కేవలం రైతు భరోసా కాకుండా రైతు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి, పది రోజులలోనే వారి ఖాతాల్లో డబ్బులను జమ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు సాకారానికి నాంది పలికి ప్రతి పేదోడికి ఇల్లు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.చిన్న గూడూరు మండలం లోని అన్ని గ్రామాల అభివృద్ధికి కలిసి నడవాలని నాయకులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించే ప్రతి పదకం పేద, నిరుపేదలకు,మధ్య తరగతి కుటుంబాలకే ప్రాధాన్యత ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.త్వరలోనే పెండింగ్ లో సమస్యలను ఎమ్మెల్యే రామచంద్రునాయక్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు రావుల ప్రమోద్ రెడ్డి తెలిపారు. భేదాలు విభేదాలు మాని కలిసికట్టుగా మండల, గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## టీఎన్జీవో వెటర్నరీ ఫోరం జిల్లా అధ్యక్షురాలుగా ఎం.విజయభారతి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా పశుసంవర్ధక శాఖ టీఎన్జీవో వెటర్నరీ ఫోరం జిల్లా కార్యవర్గ ఎన్నికలు బుధవారం జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికలకు ముఖ్య అతిథులుగా డివిఏహెచ్ఓ డాక్టర్ శంకర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, టీఎన్జీవివిఏ రాష్ట్ర అధ్యక్షుడు బింగి సుధాకర్, టిఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు టి తిరుపతి, టిఎన్జీవో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హాజరు కాగా, సభ్యుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో టిఎన్జీవో వెటర్నరీ ఫోరం జిల్లా అధ్యక్షురాలుగా ఎం విజయభారతి, సహా అధ్యక్షురాలుగా ఇందిర, కార్యదర్శిగా గంగమల్లు, కోశాధికారిగా సత్యం తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నుకున్న సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవివిఏ రాష్ట్ర కార్యదర్శి పోరెడ్డి అభిషేక్ రెడ్డి, సహా అధ్యక్షుడు సుధాకర్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టీఎన్జీవివిఏ అధ్యక్షుడు సురేష్ లు పాల్గొన్నారు.

## 'వన మహోత్సవం' లక్ష్య సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



వన మహోత్సవం కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వన మహోత్సవం కార్యక్రమంపై అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ బుధవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీ.ఎఫ్.ఓ వికాస్ మీనాలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా 2025 – 2026 వార్షిక సంవత్సరానికి ఆయా శాఖల వారీగా వన మహోత్సవం కింద నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించేందుకు చొరవ చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 545 గ్రామ పంచాయతీలు, నాలుగు మున్సిపల్ పట్టణాలలో మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. వన మహోత్సవంను ప్రాధాన్యత అంశంగా భావిస్తూ, నిర్ణీత గడువు లోపు లక్ష్యం పూర్తి చేసేలా అన్ని ఏర్పాట్లతో సన్నద్ధం అయి ఉండాలన్నారు. మండల ప్రత్యేక అధికారులతో పాటు, సూపర్వైజరీ అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళినప్పుడు తప్పనిసరిగా నర్సరీలను, వైకుంఠధామాలు, ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించాలని అన్నారు. నాటిన మొక్కల స్థితిగతులను తప్పనిసరిగా పరిశీలన చేయాలని, వన మహోత్సవం అమలు తీరును పకడ్బందీగా పర్యవేక్షించాలన్నారు. నాటిన మొక్కలు ఏ స్థితిలో ఉన్నాయన్నది తెలియజేస్తూ వాస్తవ పరిస్థితులతో కూడిన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అటవీ శాఖ అధికారులు ప్రతి గ్రామ పంచాయతీని విధిగా సందర్శించి మొక్కల పెంపకాన్ని పరిశీలించాలన్నారు. ఎక్కడైనా మొక్కలు ఎండిపోయి ఆనవాళ్లు కోల్పోతే, అందుకు గల కారణాలను అన్వేషించాలని, ఆ తప్పిదాలు మళ్ళీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్తగా మొక్కలను నాటాలని అన్నారు. గత సంవత్సరం మొక్కలు నాటిన ప్రదేశాలతో పాటు, ప్రస్తుత సంవత్సరంలో మొక్కలు నాటనున్న ప్రాంతాలలో తప్పనిసరిగా వివరాలతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పచ్చదనాన్ని పెంపొందించాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అప్పుడే వన మహోత్సవం లక్ష్యం సిద్ధిస్తుందని అన్నారు. కేవలం గుంతలు తవ్వి, మొక్కలు నాటి, వాటికి నీటిని అందించడంతోనే సరిపెట్టుకోకుండా, సాసరింగ్, ఫెన్సింగ్, మొక్కలకు సపోర్ట్ కర్రలను అమర్చడం వంటి వాటిపై కూడా దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. మొక్కల పెంపకం కోసం అందుబాటులో ఉన్న అన్ని వనరులు, కాంపోనెంట్ లను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఉపాధి హామీ కూలీలకు పని దినాలు ఎక్కువ మొత్తంలో లభించడమే కాకుండా గ్రామ పంచాయతీలకు కూడా ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. బ్లాక్ ప్లాంటేషన్ కు ప్రాధాన్యత ఇవ్వాలని, వచ్చే 2026 లో చేపట్టే వన మహోత్సవం కోసం ఇప్పటి నుంచే నర్సరీలలో మొక్కల పెంపకం కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని, నవంబర్ నెల నాటికి సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కూడా నర్సరీ నిర్వహణ చేపట్టాలని కమిషనర్ దిలీప్ కుమార్ ను ఆదేశించారు. వన మహోత్సవం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా అంకితభావం, సమన్వయంతో పని చేస్తూ నిర్ణీత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ అధికారులకు హితవు పలికారు. సమీక్షా సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తల్లి మెడలో గొలుసు దొంగలించిన కుమారుడు

### చాకచక్యంగా కేసును చేయించిన పోలీసులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




కన్నతల్లి మెడలో బంగారం గొలుసు దొంగలించిన కుమారుడు, మరొకరిపై నేరం మోపి తప్పించుకునే ప్రయత్నం చేయగా, చాకచక్యంగా వ్యవహరించిన పట్టణ పోలీసులు కుమారుని దోషిగా తేల్చారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మే 24న జరిగిన చైన్ స్నాచింగ్ కేసును పట్టణ పోలీసులు ఛేదించారన్నారు. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్లో నివాసం ఉంటున్న విజయపురి పుల్లమ్మ అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతూ, మంచంలో ఉన్న సమయంలో మే 24న ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని, పుల్లమ్మ మనవడు శివ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ల ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ, సాంకేతిక, మానవ వనరుల పరిజ్ఞానంతో దర్యాప్తు చేపట్టగా, బయట వ్యక్తులు నేరం చేసి ఉండరనే అనుమానానికి పోలీసులు వచ్చారు. ఈ క్రమంలో పుల్లమ్మ కుమారుడైన విజయపురి శంకరయ్య ప్రవర్తనపై అనుమానం రావడంతో పోలీసులు అతనిని తమదైన శైలిలో విచారించారు. విచారణలో శంకరయ్య ఆర్థిక ఇబ్బందుల కారణాంగానే తానే తన తల్లి మెడలోని బంగారు గొలుసును దొంగలించడం జరిగిందని నేరం అంగీకరించారు. దొంగతనాన్ని కప్పిపుచ్చుకోవడానికి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి దొంగతనం పాల్పడ్డారని అందరి నమ్మించే ప్రయత్నం చేశానని తెలిపాడన్నారు. నిందితుడి నుండి చోరీ సొత్తయిన రెండు తులల బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని, నిందితున్ని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.అత్యంత చాకచక్యంగా కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, క్రైమ్ టీం కానిస్టేబుల్ మహేష్, రాకేష్ లను రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రైతాంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరన్నర కాలం గడుస్తున్న ఇంకా రాష్ట్రంలోని రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొండు బానేష్ ఆరోపించారు. జిల్లాలోని తాండూరు మండలం మాదారం 5 ఇంక్లైన్ గ్రామం, నీలయపల్లి గ్రామాలలో నిర్వహించిన సమావేశాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, ఆయా గ్రామల సిపిఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బానేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, పోడు భూములకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా రుణాలు అందించి, సాగుచేసుకునే విధాన సౌకర్యం కల్పించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించిన విధంగా పేద మొదటి రైతులకు పూడు పట్టలు అందజేయాలని డిమాండ్ చేశారు. వంద సంవత్సరాలుగా సుదీర్ఘంగా అనేక ఉద్యమాలలో సిపిఐ పార్టీ పోరాటాలు కొనసాగించిందని గుర్తు చేశారు. భూమి కోసం, భుక్తి కోసం పోరాడిందని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర సిపిఐ దని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర విభజన కోసం సైతం సిపిఐ పని పని చేసిందన్నారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో జూన్ 21న నిర్వహించూ సిపిఐ జిల్లా మహాసభలను, జూన్ 22న నిర్వహించూ ప్రతినిధుల సభలను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని, విజయవంతం చేయాలన్నారు అనంతరం మాదారం 5 ఇంక్లైన్, నీలయపల్లి గ్రామాల సిపిఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మాదారం 5 ఇంక్లైన్ గ్రామ సిపిఐ నూతన గ్రామ కార్యదర్శిగా జైనేని లక్ష్మీ, సహాయ కార్యదర్శి పెరుగు శ్యాం కుమార్, కోశాధికారిగా బింగి సురేష్, కౌన్సిల్ సభ్యులుగా జంగాపల్లి చిన్నక్క, పూలవేణి సత్తమ్మ, బోర్లకుంట దుర్గయ్య, సుంకరి శ్రీలత, సుంకరి భాగ్య, పూలవేణి శ్రీనివాస్, జంగంపల్లి రాజమణి, సోయం గంగక్క, జైనేని అంజలి, సుంకరి ప్రమీల లను ఎన్నుకున్నారు. నీలయపల్లి సిపిఐ నూతన గ్రామ కార్యదర్శిగా ఎడ్ల గోపాల్, సహాయ కార్యదర్శిగా ఊరడి లచ్చన్న, కోశాధికారిగా శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులుగా బొంతల భూమయ్య, కోయ పోచన్న, మేడి గణేష్, ఊరడి రవి, విగ్నేష్, రాజేష్, రామెల్ల లక్ష్మీ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు పారదర్శక పాలన అందిస్తాను

### రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలోని కార్మిక వర్గ అభ్యున్నతితో పాటు ఉపాధి అవకాశాల సృష్టిని లక్ష్యంగా తీసుకొని ప్రజలకు పారదర్శకమైన పాలన అందిస్తానని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బుధవారం ఆయన కుటుంబ సమేతంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తన మినిస్టర్ ఛాంబర్ 20, 21, 22 లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాధ్యతలు స్వీకరించిన మంత్రి వివేక్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆయన సోదరుడు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ఎమ్మెల్యే నాగరాజు లు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా చెన్నూరు నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన యువజన కాంగ్రెస్ నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఎగ్జిక్యూటివ్ సమావేశానికి వెళ్తున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిటి శివచరణ్ రెడ్డి ని బుధవారం పట్టణంలోని టోల్ గేటు వద్ద యువజన కాంగ్రెస్ నాయకుడు మహంత్ అర్జున్ కుమార్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శివ చరణ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, యువజన కాంగ్రెస్ బలోపేతం దిశగా ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసర్ల శ్రీనివాస్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాయ తిరుపతి, యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీరామోజు సాయి తేజ, నరేందర్, శ్రావణ్, వినోద్, శివ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-06-2025)MA_nelgiri main pages (13-02).qxd 6/19/2025 6:27 AM Page 3



## బకాయిలు రాక ప్రశ్నార్థకంగా సింగరేణి మనుగడ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యుత్ సంస్థల నుండి సింగరేణి సంస్థకు రావలసిన 40 వేల కోట్ల రూపాయల బకాయిలు రాకపోతే సింగరేణి మనగడే ప్రశ్నార్థకంగా మారుతుందని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ బుధవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, సింగరేణికి రావలసిన బకాయిలు రాకుంటే నూతన గనులు రావు అని, నూతన గనులు రాకపోతే కార్మికులకు పనులు ఉండవన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని, కార్మికులు 39 వేలకు కుదించబడ్డారని, ఒక్క గనిని సైతం ప్రారంభం చేసుకోలేదని ఆరోపించారు. సింగరేణి నిధులను ఇష్టానుసారంగా ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, రాష్ట్ర అవసరాలకు వినియోగిస్తూ, సింగరేణిని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. సిఎస్ఆర్, డిఎంఎఫ్టీ నిధులను సైతం ఇష్టానుసారంగా వినియోగిస్తున్నారని ఆరోపించారు. వేజ్ బోర్డ్ సమావేశాలలో గ్రాట్యుటీ సీలింగ్ 50 లక్షల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, చొప్పరి రామస్వామి, పులిపాక గట్టయ్య, సంతోష్ లు పాల్గొన్నారు.

## గౌరవం,భద్రతను అందించేందుకు సామాజిక భద్రత పెన్షన్ పథకం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సమాజంలో గౌరవం, సామాజిక భద్రత అందించడంతో పాటు రోజువారి కనీస అవసరాలను తీర్చేందుకు సామాజిక భద్రత పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేయూత ఫించన్లపై అవగాహన కార్యక్రమంలో సెర్ప్ సంచాలకులు గోపాల్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు, తపాలా శాఖ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని వృద్ధులు, దివ్యాంగులు, ఎయిడ్స్ బాధితులు, డయాలసిస్, ఫైలేరియా రోగులు, వితంతువులు, దివ్యాంగ నేత కార్మికులు, కల్లుగీత కార్మికులను రక్షించేందుకు, కష్టతరమైన జీవితాన్ని గడుపుతున్న బీడీ కార్మికులు, బీడీ ఠెకదార్లు, ఒంటరి మహిళల అవసరాలు తీర్చేందుకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. 3 ఎకరాల కంటే ఎక్కువ తడి, నీటిపారుదల పొడి, 7.5 ఎకరాల కంటే ఎక్కువ పొడి భూమి కలిగిన వారు, ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఉద్యోగాలు చేస్తున్న పిల్లలు ఉన్నా, వైద్యులు, కాంట్రాక్టర్లు, ప్రొఫెషనల్ స్వయం ఉపాధి పొందుతున్న పిల్లలు ఉన్నా, పెద్ద వ్యాపార సంస్థలు కలిగిన వారు, ఇప్పటికే ప్రభుత్వ పెన్షన్లు, స్వాతంత్ర సమరయోధుల పెన్షన్లు పొందుతున్న వారు, ఆటోమొబైల్స్ యజమానులు, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో నిర్ణీత వార్షిక ఆదాయం కన్నా అధికంగా కలిగిన వారు అర్హులు కాదని తెలిపారు. నెలవారి చేయూత పింఛన్ పంపిణీ 2 పద్ధతులలో జరుగుతుందని, తపాలా శాఖ ద్వారా ఆధార్ ఉపయోగించి బయోమెట్రిక్ ప్రామాణీకరణ, బయోమెట్రిక్ వైఫల్యాలకు పంచాయతీ కార్యదర్శి ప్రామాణీకరణతో చెల్లింపులు జరుగుతాయని, బ్యాంకుల ద్వారా ఐఎఫ్ఎస్సి కోడ్, బ్యాంకు ఖాతా నంబరు ఉపయోగించి చెల్లించడం జరుగుతుందన్నారు. పెన్షన్ కొరకు అందిన దరఖాస్తులను అర్హత ప్రమాణాల పరంగా పరిశీలించి, అర్హులైన వారికి పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనర్హుల తొలగింపులో భాగంగా వితంతువుల పునర్వివాహం, చెల్లింపు ఫిర్యాదుల పరిష్కారంపై సంబంధిత పెన్షనర్లకు సమాచారం అందించి, మరణించిన పెన్షన్ లబ్ధిదారుల జాబితాను క్రమం తప్పకుండా నవీకరించాలని, ఆధార్ కోసం కెవైసి నవీకరణపై పెన్షన్ లబ్ధిదారులకు సమాచారం అందించాలని సూచించారు. అర్హులైన పెన్షన్ లబ్దిదారుల వివరాలను పోర్టల్ లో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయిలో భౌతిక ధృవీకరణ అనంతరం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని, పెన్షన్ పంపిణీలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత అధికారుల సమన్వయంతో తక్షణమే పరిష్కరించాలని, లబ్దిదారులు తమ పెన్షన్లను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వితంతువులకు పెన్షన్ బదలాయింపులో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. 3 నెలలుగా వరుసగా పెన్షన్ తీసుకోకపోతే శాశ్వత వలసగా పరిగణించడం జరుగుతుందని, క్షేత్రస్థాయి సిబ్బంది శాశ్వత వలసలను ధృవీకరించి వివరాలను పోర్టల్లో నమోదు చేయాలని, మరణించిన వారి పెన్షన్ వివరాలను సేకరించి, క్రమం తప్పకుండా పోర్టల్లో నవీకరించాలని తెలిపారు. పెన్షన్లకు సంబంధించి ప్రజలు అందించే దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి సంబంధిత అధికారులు త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమీషనర్లు, తహశిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వారి స్థాయిలలో చేయవలసిన అభివృద్ధి పనులు, రేషన్ కార్డు దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని, రేషన్ కార్డులో సభ్యుల జోడింపు, తొలగింపు లపై ప్రజలకు వివరించాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు అర్హత గల ప్రతి ఒక్కరికి రాయితీ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరిగిందని, దివ్యాంగుల సంబంధిత ఆన్లైన్ దరఖాస్తులను సదరం శిబిరాల ద్వారా పరిశీలించి అర్హులకు ధృవపత్రాలు జారీ చేయాలన్నారు. మండల, జిల్లా స్థాయిలలో దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, భూములకు సంబంధించి నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, మొక్కలు నాటేందుకు భూములను గుర్తించాలని తెలిపారు. మున్సిపల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని పన్నులను 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద 20 వేల రూపాయలను ఒకేసారి ఆర్థిక సహాయంగా అందించడం జరుగుతుందని, దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రత పెన్షన్ పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్దిదారులకు పెన్షన్ అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు కృషి

### పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక బృందాలకు రుణాలు మంజూరు చేసి, వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తూ, మహిళా సాధికారత కృషి చేస్తుందని పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మున్సిపల్ 100 రోజుల ప్రణాళికల కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన బ్యాంక్ అధి కారులతో కలిసి ఈ కార్యక్రమంలో భాగంగా మెప్మా స్వయం సహాయక సంఘాలు స్వ యంగా తయారుచేసిన దేశీ నెయ్యి, పచ్చళ్ళు, మిఠాయిలు,బుట్టలు,మగ్గం వర్క్ మెటీరియల్, గోవు పేడతో తయారు చేసిన ఉత్పత్తులు, వేస్ట్ మెటీరియల్ తో తయారు చేసిన ఉత్పత్తులు, వెదురు బుట్టలు,వైరు బుట్టలు,మొదలైన వాటిని ప్రదర్శించి,అమ్మకాలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వివిధ బ్యాంక్ మేనేజర్లు మాట్లాడుతూ, భవిష్యత్తులో మహిళా స్వయం ఉపాధి సంఘాలకు సహాయక సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం సుమతి,సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజు, జూనియర్ అసిస్టెంట్లు వసంత్, రాజ్ కుమార్,ఇంచార్జ్ టౌన్ మెషిన్ కో ఆర్డినేటర్ ఏ రఘురాం,వార్డ్ అధికారులు,మున్సిపల్ సిబ్బంది,మెప్మా రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## భూసమస్యల పరిష్కారం కోసం భూభారతి చట్టం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ఉత్కూర్ చౌరస్తాలోని ప్రభుత్వ భవనంలో తహశిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి, వెంకటరావుపేట గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జూన్ 20 వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థినీ, విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏకరూప దుస్తులను పంపిణీ చేయాలని తెలిపారు. పాఠశాలలో తరగతి గదులు, వంట శాల, పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటితో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ నుండి

## అలీసాగర్‌కు తాగునీటి విడుదల..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ మరియు బోధన్ పట్టణాల తాగునీటి అవసరాలను తీర్చడానికి నిజాంసాగర్ ప్రాజెక్టు నుండి అలీసాగర్‌కు 1200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ బుధవారం ప్రకటించింది. ఈ నేపథ్యంలో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ పరిసర గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. కాలువలోకి ఎవరూ దిగవద్దని, పశువులను లేదా గొర్రెలను కాలువలో దించవద్దని హెచ్చరికలు జారీ చేశారు. నీటి ప్రవాహం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జిల్లా 4వ మహాసభలు జూన్ 21, 22న మంచిర్యాలలో నిర్వహించడం జరుగుతుందని, సిపిఐ జిల్లా మహాసభలకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు భీమనాథుని సుదర్శన్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ లు కోరారు. బుధవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు కలవేని శంకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య లు హాజరు అవుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చినటువంటి వాగ్దానాలు అమలు పరచాలని మహాసభలో తీర్మానం చేయడంతో పాటు ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తూ, తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. ప్రజల మౌలిక సదుపాయాల సాధన, నూతన బొగ్గు గనుల పునరుద్ధరణ, ఉద్యోగ అవకాశాలు కల్పన, సింగరేణి కార్మికుల సొంతింటి కల, పెర్క్ పై ఐటి రియంబర్స్మెంట్ తదితర అంశాలపై మహాసభల్లో చర్చించి, తీర్మానాలు చేయడం జరుగుతుందన్నారు. మహాసభ మొదటి రోజున జూన్ 21న భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, బహిరంగ సభకు సిపిఐ అనుబంధ సంఘాల, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 22న ప్రతినిధుల సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి, ప్రజాసంఘాల మిట్టపల్లి పౌలు, బండారి రాజేశం, బియ్యాల పద్మ, ఎండి రసూల్, గాండ్ల సంపత్, సిహెచ్చి శర్మ, మర్రి కుమారస్వామి, కలువల శ్రీనివాస్, పెద్దపల్లి బాలయ్య, ఎగ్గేటి రాజేశ్వరరావు లు పాల్గొన్నారు.

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభను విజయవంతం చేయండి




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా తృతీయ మహాసభ జూన్ 20న జిల్లాలోని నస్పూర్ ప్రెస్ క్లబ్లో నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని జర్నలిస్టులందరు మహాసభ ను విజయవంతం చేయాలని ఫెడరేషన్ జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మధు, కోకన్వీనర్లు కె వెంకటస్వామి, సత్య గౌడ్ లు కోరారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈ మహాసభకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తో పాటు రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు, జాతీయ, రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతారన్నారు. జిల్లాలో సంఘం నిర్మాణం, సభ్యత్వం, జర్నలిస్టుల హక్కులు, సమస్యలపై మహాసభల్లో చర్చించి, భవిష్యత్ కార్యాచరణ, ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. గత వారం రోజులుగా జిల్లాలో విరివిగా సంఘం సభ్యత్వ నమోదు నిర్వహించడం జరిగిందని, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న విలేకరులు స్వచ్ఛందంగా సభలో సభ్యత్వం తీసుకున్నారన్నారు. జిల్లాలోని పాత్రికేయ మిత్రులు ఈ మహాసభకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని, ఫెడరేషన్ సభ్యులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు భాస్కర్, చంద్రమౌళి లు పాల్గొన్నారు.

## బొర్రా గణేష్ ఆలయంలో సత్యనారాయణ వ్రతం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని బైపాస్ ప్రధాన రహదారి ప్రక్కన గల బొర్రా గణేష్ ఆలయంలో బుధవారం సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. గత ఐదు సంవత్స రాలుగా సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వ హిస్తున్నట్లు గమరపేట శంకర్ తెలిపారు. ఈ సంవత్సరం 27 జంటలతో సామూ హిక సత్య నారాయణ వ్రతం నిర్వహించి నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల కొరకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## రామకృష్ణాపూర్ నుండి స్కూల్ బస్సును ఏర్పాటు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి కార్మికుల ఉద్యోగుల పిల్లల విద్యాభివృద్ధికై రామకృష్ణాపూర్ పట్టణం నుండి మంచిర్యాలకు స్కూల్ బస్సును సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి, బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకట్ స్వామి కోరారు. ఈమేరకు బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో ఏరియా జిఎం కార్యాలయంలో ఏరియా జిఎం దేవేందర్ వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో సింగరేణి కార్మికుల పిల్లల విద్యాభివృద్ధికై రామకృష్ణాపూర్ పట్టణం నుండి మంచిర్యాలలోని ఇతర పాఠశాలలకు స్కూల్ బస్సును సింగరేణి యాజమాన్యం సాధారణ అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కోరారు. గోదావరిఖని, ఎస్టిపిపి లలో ఏర్పాటు చేసిన యాజమాన్యం ఏరియాలో మాత్రం ఏర్పాటు చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గత నెలలో కార్మికులు, కార్మికుల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చినప్పటికీ యాజమాన్యం ఇప్పటివరకు స్పందించడం లేదన్నారు. ఇప్పుడైనా పాఠశాలలు ప్రారంభమవుతున్నందున, తొందరగా కార్మికుల పిల్లల కొరకై స్కూల్ బస్సును ఏర్పాటు చేయాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు సీబీఎస్ఈ సిలబస్ కొరకు స్కూల్ ఫీజులతో పాటు స్కూల్ బస్సుల ఫీజులు సైతం అధికంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే అధిక ఆదాయపన్ను తో నష్టపోతున్న విషయాన్ని సానుకూల దృక్పథంతో అర్థం చేసుకొని, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న యాజమాన్యం, తమ రక్తాన్ని సంస్థ కోసం ధారపోస్తున్న కార్మికుల పిల్లల సంక్షేమార్థం, త్వరగా స్కూలు బస్సు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తన్వీర్ హుస్సేన్, ఎండి షఫీయుద్దీన్ లు పాల్గొన్నారు.

## ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగవాక్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా నుండి మినీ స్టేడియం వరకు యోగవాక నిర్వహించారు. యోగా ఒక భూమి, ఒక ఆరోగ్యం కోసం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, బిజెపి అధ్యక్షుడు కోణాల గంగారెడ్డి, గుడి గుట్ల అనిల్ ,ఎండి గౌస్, తదితరులు, పాల్గొన్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
13-06-2025
4

# మెడికల్ కళాశాల విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తన

### షీ టీం డెకాయ్ ఆపరేషన్‌తో
### కామాంధుడి అరెస్ట్...
### మంచిర్యాల షీ టీం ఎస్ఐ హైమ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మెడికల్ కాలేజీ విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న చికెన్ సెంటర్ ఉద్యోగిని మంచిర్యాల షీ టీమ్ చాకచక్యంగా పట్టుకుంది. విశ్వసనీయ సమాచారం మేరకు షీ టీమ్, పక్కా ప్రణాళికతో డెకాయ్ ఆపరేషన్ నిర్వహించి, నిందితుడిని పట్టుకొని, కేసు నమోదు చేసింది. ఈ సంఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం సృష్టించింది. షీ టీం ఎస్ఐ హేమ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని జిల్లా కాలేజీ రోడ్డులో కల చికెన్ సెంటర్‌లో పనిచేస్తున్న వ్యక్తి, మెడికల్ కాలేజీ విద్యార్థినులు కాలేజీకి వెళ్ళేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు తన ప్యాంట్ విప్పి ప్రైవేట్ పార్ట్స్ చూపుతూ, అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినీల తల్లిదండ్రుల ఇచ్చిన ఫిర్యాదుకు వెంటనే స్పందించిన మంచిర్యాల షీ టీం ఎస్ఐ



హైమ, తన షీ టీం బృందంతో షీ టీమ్ డెకాయ్ ఆపరేషన్ పక్కా ప్రణాళికతో షీ టీమ్ తక్షణమే రంగంలోకి దిగింది. నిందితుడిని పట్టుకునేందుకు డెకాయ్ ఆపరేషన్ నిర్వహించాలనే నిర్ణయం మేరకు డెకాయ్ ఆపరేషన్ లో భాగంగా షీ టీమ్ సభ్యులు సాదా దుస్తులలో ఆ ప్రాంతంలో నిఘా పెట్టారు. షీ టీమ్ ఎస్ఐ. వి హైమ తో కానిస్టేబుల్ సతీష్, మహిళా కానిస్టేబుల్స్ జ్యోతి, శ్రీలత ఈ డెకాయ్ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. అనుమానితుడి కదలికలను నిశితంగా పరిశీలించిన తర్వాత, అతను విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడాన్ని గుర్తించారు. సరైన సమయం చూసి, షీ టీమ్ అతన్ని అదుపులోకి తీసుకుంది. అరెస్ట్, కేసు నమోదు, భద్రతకు భరోసా నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, విచారించగా, నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు. నిందితునిపై కేసు నమోదు చేసి, తదుపరి చర్యల నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ ఘటనతో విద్యార్థినులలో నెలకొన్న భయం తొలగిపోయి, భద్రతపై వారికి మరింత భరోసా లభించింది. మహిళలు, యువతులు, విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా షీ టీమ్ నిరంతరం నిఘా పెడుతుందని స్పష్టం చేశారు. ఏదైనా వేధింపులకు గురైనట్లయితే వెంటనే షీ టీమ్ లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన టి. వినయ్ కృష్ణ రెడ్డిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థితిగతులపై చర్చిస్తూ నగరం అభివృద్ధిపై ప్రత్యేక ద్రుష్టి సరించాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలియజేసారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా తన సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఆనంద్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ కు అభినందనల వెల్లువ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బుధవారం కుటుంబ సమే తంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మినిస్టర్ ఛాంబర్ 20,21,22 లో అధి కారికంగా బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామికి అభి నందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా పలువురు రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యేలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపగా, ఆయన సొంత నియోజక వర్గమైన చెన్నూరు నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సచివాలయానికి చేరుకొని, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, గుంట శ్రీశైలం, రాయబారపు కిరణ్, కడారి జీవన్ కుమార్, మాసు సంతోష్ కుమార్, పైడిమల్ల నర్సింగ్, గుడ్ల రమేష్ రావికంటి వెంకటేశ్వర్లు, కొట్టే సంపత్ కుమార్, నీలం ఆనంద్, సీలం చిన్నయ్య, ఎండి పాషా, దుర్గం కుమార్, బచ్చలి రాములు, గజ్జ మహేందర్ లు కలరు.

## ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ మహేందర్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజలందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అదేవిధంగా ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి పట్టణంలోని బెల్లంపల్లి పట్టణంలోని కాల్ టెక్స్ ఓవర్ బ్రిడ్జి పై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి 2టౌన్ ఎస్ఐ మహేందర్ విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసులు నిర్వర్తించే విధులను వివరించి, విద్యార్థులచే ట్రాఫిక్ నియంత్రణ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల ఎదురైయ్యే నష్టాలు వంటి కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈసందర్భంగా హెల్మెట్ ధరించి ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు విద్యార్థులచే పండ్లను అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మహేందర్ మాట్లాడుతూ, వినూత్న పద్ధతిలో ట్రాఫిక్ భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించే ప్రయత్నం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీపీ వరంగల్ మహానగర కార్యదర్శిగా బెల్లం కార్తీక్

వర్ధన్నపేట,జూన్18,టైమ్స్ ఆఫ్ వార్త:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ మహానగర నూతన కార్యవర్గాన్ని హనుమకొండలోని సామ జగన్మోహన్ స్మారక భవన్ లో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ విభాగ్ సంఘటన కార్యదర్శి కుంట హర్షవర్ధన్ హాజరై, నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన కార్యదర్శిగా వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన బెల్లం కార్తీక్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ... తను బాల్యం నుండి ఆర్ఎస్ఎస్ సంఘ శాఖకు వెళ్లి తనలో జాతీయ భావాలను నింపుకొని ఏబీవీపీ కార్యకర్తగా పనిచేస్తున్నానని, గతంలో వరంగల్ మహానగర సంయుక్త కార్యదర్శిగా, వరంగల్ విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వరంగల్ మహానగర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా తన మీద నమ్మకంతో నన్ను నియమించినందుకు వరంగల్ విభాగ్ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్ కి విభాగ వ్యవస్థకు ప్రముఖ్ నాగరాజు కి జిల్లా కన్వీనర్ ఆరెపల్లి సుజిత్ కి అలాగే జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిజం సాగర్ నుంచి నీటి విడుదల...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నిజాంబాద్ ,బోధన్, పట్టణాల తాగునీటి అవసరాల నిమిత్తం బుధవారం ఉదయం నుంచి అల్లి సాగర్ కు 1200 క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు ఏఈఈ శివకుమార్ తెలిపారు. ప్రజలు, పశువులు, ప్రధాన కాలువలోకి దిగవద్దని ఆయన సూచించారు ప్రస్తుతం ప్రాజెక్టులో 6.058 టి ఎంసిలన్నీరు నిల్వ ఉందని ఆయన పేర్కొన్నారు.

## సింగరేణికి జాతీయ స్థాయి గుర్తింపు

### వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయి గుర్తింపు
### ప్రతిష్టాత్మక ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపిక
### మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం
### జూన్ 23న ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో ప్రదానం
### హర్షం వ్యక్తం చేసిన సింగరేణి సిఎండి ఎన్ బలరామ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంట్ చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ప్రతి సంవత్సరం ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ, మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది. 2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సిఎంఏ బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ కంపెనీ లా అప్పిలెట్ ట్రిబ్యూనల్ చైర్ పర్సన్ జస్టిస్ ఎస్జె ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. జూన్ 23న ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో బహుమతి ప్రదానం చేయనున్నారు. అదేవిధంగా అదే రోజు విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు సైతం పాల్గొనాల్సిందిగా కోరారు. ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల సింగరేణి సీఎండి ఎన్ బలరామ్ తన సంతోషం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సింగరేణి సీఎండి గానే కాకుండా డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న శ్రీ ఎన్ బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి. భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడిగా కొంటుండేవారు, అయితే స్పేర్ పార్ట్స్ను కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి, అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధిం చగలిగారు. ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు. గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్ఏపి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా, అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి. బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు, సింగరేణి పొందే సేవలు , కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు, బోనస్ లు, ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్ఏపి ద్వారా నిర్వహిస్తూ, పెద్ద ఎత్తున వ్యయ నియంత్రణ సాధించబడింది.

# గిరిజన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు

### జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రధానమంత్రి ధర్తీ అభ జనభాగీదరి అభియాన్ కార్యక్రమం క్రింద జిల్లాలోని గిరిజన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ బుధవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొదటి విడతగా 500 మంది గల గ్రామాలను 50 శాతం గిరిజన జనాభా గల 7 మండలాలలోని 11 గ్రామాలను ఎంపిక చేసి, రాబోయే 5 సంవత్సరాలకు ప్రణాళిక ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జూన్ 19న జిల్లాలోని కాసీపేట మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ వెంకటాపూర్ గ్రామంలో, నెన్నెల మండలం జంగల్ పేట్ గ్రామపంచాయతీ జంగల్ పేట గ్రామంలో, జూన్ 20న కాసీపేట మండలం పల్లంగూడ గ్రామపంచాయతీ పల్లంగూడ గ్రామంలో, నెన్నెల మండలం కొత్తూరు గ్రామపంచాయతీ కొత్తూరు గ్రామంలో, జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామపంచాయతీ కొత్తపేట గ్రామంలో, జూన్ 21న భీమారం మండలం బూరుగుపల్లి గ్రామపంచాయతీ బూరుగుపల్లి గ్రామంలో, దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామపంచాయతీ లింగాపూర్ గ్రామంలో, జూన్ 23న హాజీపూర్ మడలం గడ్పూర్ గ్రామపంచాయతీ నాగారం గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఆయా గ్రామాలలో మౌళిక వసతులైన విద్య, వైద్యం, రవాణా, రోడ్ల నిర్మాణం, సంక్షేమం, ప్రభుత్వ పథకాల అమలు ముఖ్య ఉద్దేశ్యంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గిరిజన సంక్షేమశాఖ అధికారుల సమక్షంలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. గిరిజన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రైతు భరోసా కొరకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా వ్యవసాయ అధికారి కల్పన



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం కొరకు అర్హులైన రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కల్పన బుధవారం ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా వానాకాలం - 2025 కొరకు జూన్ 5, 2025 నాటికి నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఈ వానాకాలం రైతు భరోసాలో నమోదు చేసుకునేందుకు అర్హులు అని, గత సంవత్సరం దరఖాస్తు చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందు కొరకు దరఖాస్తు ఫారం, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం నకలు ప్రతులతో ఆయా గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారులను రైతు వేదికలో సంప్రదించి, జూన్ 20 లోగా ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 18 మండలాలలోని 419 గ్రామాలలో 1 లక్షా 71 వేల 307 మంది రైతులకు 205 కోట్ల రూపాయల రైతు భరోసా అందించవలసి ఉండగా, 1 లక్షా 37 వేల 604 మంది రైతులకు సంబంధించిన 142 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు పంపించడం జరిగిందని, 1 లక్షా 13 వేల 886 మంది రైతుల ఖాతాలలో 86 కోట్ల 42 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. అర్హత గల రైతులు జూన్ 20 లోగా దరఖాస్తు చేసుకొని, ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా పథకం ఫలాలు పొందాలన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఏడాదిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆశిష్ సింగ్వాన్ ఆదేశించారు. బుధవారం బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని బీడీ వర్కర్స్ కాలనీలో ఇంటి నిర్మాణానికి భూమి పూజ జరిగింది. నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించాలని సూచించారు. అనంతరం పాత బాన్సువాడలో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, డి ఎల్ పి ఓ సత్యనారాయణ రెడ్డి, తాసిల్దార్ వరప్రసాద్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### -పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు
### -పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో వరంగల్, హన్మకొండ డిఇఓ ఆఫీసుల ముందు ధర్నా



వరంగల్,జూన్18,టైమ్స్ ఆఫ్ వార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వరంగల్ డీఈఓ కార్యాలయం ముందు ధర్నా చేసి, సూపర్డెంట్ జ్యోతి, హన్మకొండ డిఇఓ కార్యాలయం సూపరింటెండెంట్ ప్రసాద్ లకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాయనీ అన్నారు. శాస్త్ర, సాంకేతిక అభివృద్ధికి అనుగుణంగా విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు. మరోవైపు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నియమ, నిబంధనలను ఉల్లంఘిస్తుంటే అరికట్టకుండా వారి యొక్క ఫీజుల దోపిడీకి వత్తాసు పలుకుతున్నారని ఆక్షేపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులందరికీ పాఠ్య, నోట్ పుస్తకాలు అందించాలని, పెరిగిన ధరల కనుగుణంగా మధ్యాహ్న భోజనానికి నిధులను పెంచాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని, పర్మిషన్ లేని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను మూసివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు కావ్య, పి.అనూష, జిల్లా నాయకులు వంశీ, చారి, శ్రీజ, సాధన తదితరులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
13-06-2025


# భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం భూభారతి

**ప్రజలు రైతులందరూ సద్వినియోగం పరచుకోండి**

**యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు యాదగిరి గుట్ట మున్సిపల్ కార్యాలయ ఆవరణలో యాదగిరి పల్లి గ్రామం భూ భారతి రెవిన్యూ సదస్సులో పాల్గొని భూభారతి రెవెన్యూ సదస్సు సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. భూ భారతి రెవిన్యూ సదస్సు లో రైతులతో మాట్లాడి వారి సమస్యలు కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. జూన్, 20 తేది వరకుఅన్ని గ్రామాల లో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న నూతన భూభారతి రెవెన్యూ చట్టం 2025, రెవెన్యూ గ్రామసభల పై రైతులు ప్రత్యేకంగా అవగాహన పెంచుకొని వారి సమస్యలను పరిష్కరించుకునే ందుకు ఈ సదస్సులను పక్కాగా వినియోగించుకోవాలన్నారు, అందుకనుగుణంగా దరఖాస్తులను పూర్తి చేసేందుకు హెల్ప్ డెస్క్ లను, రిజిస్టర్ల ను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం దరఖాస్తులను స్వీకరిస్తున్నామని రైతులకు తెలియజేశారు.భూ భారతి చట్టంలో రైతుల భూముల సమస్యలు తప్పనిసరిగా పరిష్కారం అవుతాయని రైతులకు తెలియజేశారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ లు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు

**పసుపు బోర్డు మన జిల్లాకే తెచ్చారు, జాతీయ చైర్మన్‌గా పల్లె గంగారెడ్డిని నియమించారు**

**పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని జిల్లాలో ఏర్పాటు చేసిన ఘనత ఎంపీ అరవింద్ కే దక్కుతుంది**

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి**

**జాతీయ పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం జిల్లాకు పసుపు బోర్డు తీసుకొచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పసుపు రైతులకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అరవింద్ ధర్మపురి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం మేరకు పసుపు బోర్డు ఏర్పాటు చేశారన్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా పసుపు బోర్డుకు జాతీయ చైర్మన్ ని కూడా మన నిజామాబాద్ జిల్లా రైతు కుటుంబానికి చెందిన పల్లె గంగారెడ్డిని చైర్మన్ గా నియమించారన్నారు. అంతేకాకుండా పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని కూడా మన నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఘనత ఎంపీ అరవింద్ కే దక్కుతుందన్నారు. ఈ కేంద్ర కార్యాలయాన్ని ఈనెల చివరిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు . కావున నిజామాబాద్ జిల్లా రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పసుపు బోర్డు కేంద్ర కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొని మన నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు ఏర్పాటుచేసి, కేంద్ర కార్యాలయాన్ని కూడా నిజామాబాద్ జిల్లాలో కేటాయించేందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న అమిత్ షా కు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపేందుకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బాన్సువాడ బిజెపి ఆధ్వర్యంలో సంకల్ప సభ

**పాల్గొన్న కామారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



భారతీయ జనతా పార్టీ బాన్సువాడ పట్టణం శాఖ ఆధ్వర్యంలో సంకల్ప సభ ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చినరాజులు ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రామాలయంలో మొక్కలను నాటడం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో మోడీ నాయకత్వంలో సేవ సుపరిపాలన పేదల సంక్షేమమే ధ్యేయంగా మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, ప్రతి సవాళ్లను ఎదుర్కొని విజయం సాధిస్తుందని అన్నారు. ఆర్థిక సవాళ్లను ఎదుర్కొని భారత్ అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది.భారత్‌మాల హైవే నెట్‌వర్క్, స్మార్ట్ సిటీలు, రైలు, వాయు కనెక్టివి వేగవంతమైన విస్తరణ వంటి ప్రాజెక్టులు భారతదేశ స్థాయిని పెంచడంలో దోహదపడ్డాయి.సాంకేతిక ఆవిష్కరణలు, అభివృద్ధి, అంతర్జాతీయ దౌత్యం వంటివి భారతదేశాన్ని ప్రపంచ శక్తి మార్చేందుకు దోహదపడుతున్నాయి. సబ్ కా సాథ్, సబ్ కా విశ్వాస్ మంత్రంతో సమ్మిళితమైన, అభివృద్ధి ప్రధానమైన, అవినీతి రహితమైన పాలన ను అందించే దిశగా దేశాన్ని నడిపిస్తున్నారు.ఆర్థిక కార్యకలాపాలకు దూరంగా ఉండిపోవడమే పేదలకు పెద్ద శాపం అని గుర్తించిన మోదీ ప్రభుత్వం ప్రతి ఒక్క భారతీయునికి బ్యాంకు ఖాతా అందించే లక్ష్యంతో ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ను ప్రారంభించిందియావత్తు ప్రపంచం సంవత్సరంలో ఒక రోజును "అంతర్జాతీయ యోగ దినం" గా పాటించాలన్న మోదీ పిలుపునకు ఐక్య రాజ్య సమితిలో అద్భుత స్పందన వచ్చింది. ప్రతి సంవత్సరంలో జూన్ 21వ తేదీని "ఐక్య రాజ్య సమితిఅంతర్జాతీయ యోగ దినం"గా పాటించాలన్న తీర్మానాన్ని177 సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఆమోదించాయి. మోడీ ప్రభుత్వంపథకాలు ప్రతి పతి పౌరుడికి చేరడమేధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. బాన్స్వాడ నియోజకవర్గంలో కొందరికి బిజెపి పార్టీ మీద అపోహలు ఉన్నాయని అవేవీ అవసరం లేదని బిజెపి పార్టీ సంస్థాగతంగా బలంగా ఉందనిబిజెపి పార్టీకి బాసులు కార్యకర్తలేనని అన్నారు. బిజెపి పార్టీ కుటుంబ పార్టీ కాదని ప్రాంతీయ పార్టీలో పనిచేసి బాసుల ఆదేశాలకు బానిసలుగా మారిన వారు బిజెపి పార్టీ సిద్ధాంతం అర్థం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిరంజీవి, ఉమేష్, పట్టణ ఉపాధ్యక్షులు రామకృష్ణ, అనిల్, సిద్ధి బాలరాజ్ ,గజల మహేష్, వెంకట్ ,బిజెపి మాజీ అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, చిదుర సాయిలు, శ్రీనివాసరెడ్డి, మోహన్ రెడ్డి, చీకట్లో రాజు, పాశం భాస్కర్ రెడ్డి, కొండని గంగారాం, శ్రీకాంత్, తదితరులు, పాల్గొన్నారు.

## అడ్మిషన్లు, తరగతుల నిర్వహణపై దృష్టి సారించండి

**ప్రిన్సిపాల్ ల సమావేశంలో డి ఐ ఈ ఓ రవికుమార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇంటర్మీడియట్ నూతన విద్య సంవత్సరం 2025 - 26 ప్రారంభమైనందున రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ముందుగా మొదటి సంవత్సరం అడ్మిషన్లపై దృష్టి సారించడంతో పాటు రెండవ సంవత్సరం విద్యార్థుల తరగతులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. బుధవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్య అధికారి గత సప్లమెంటరీ పరీక్షలలో సాధించిన ఫలితాలను కళాశాల వారీగా సమీక్షించారు. అలాగే ప్రతి విద్యా సంవత్సరం కంటే ఈసారి కమిషనర్ ఆదేశం మేరకు అడ్మిషన్ల సంఖ్య 25% పెంచాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే సెకండ్ ఇయర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి తరగతులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. కళాశాల అధ్యాపకుల సమయపాలన, హాజరు, పనితీరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. కళాశాలలో అవసరమైన మరమ్మతులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, ప్రయోగశాలల నిర్వహణకు సంబంధించి పూర్తి వివరాలతో తెలియజేయాలని సూచించారు. ఫలితాలు తక్కువగా సాధించిన కళాశాలలో ప్రిన్సిపల్ లు మొదటి నుంచి ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఐ.ఎఫ్.ఎం.ఎస్. ఉద్యోగుల సంబంధించి కార్యాలయ నిర్వహణ వ్యవహారాలపై ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు పనిచేయాలని సూచించారు

## అనుమతులు పొందిన ప్రైవేటు పాఠశాలల వివరాలను అందుబాటులో ఉంచాలి

**యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ద సూరి**

**జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి**



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన ప్రైవేటు పాఠశాలల వివరాలను అందుబాటులో ఉంచాలని యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ద సూరి జిల్లా విద్యాశాఖ అధికారిని కోరారు. ఈ సందర్భంగా భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో విద్యా జిల్లా శాఖ అధికారి అశోక్ ను కలిసి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ అనుమతులు పొందిన ప్రైవేటు పాఠశాలల వివరాలను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయాలలో నోటీస్ బోర్డులో పొందుపరచాలని వినతి పత్రం ద్వారా కోరారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ 2025 - 26 విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యిందో లేదో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు మోసపూరిత ప్రకటనలతో పిఆర్ఓ లను ఇంటింటికి పంపించి విద్యార్థుల తల్లి మోసం చేస్తూ ఆయా పాఠశాలలో అడ్మిషన్లు చేస్తున్నారని గతంలో జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్తే ఆయన స్పందించి ప్రభుత్వ అనుమతులు లేని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను చేర్పించవద్దని ఒక అధికార ప్రకటన చేయడం అభినందనీయమని అన్నారు. అయితే సాధారణ ప్రజలకు ఏ ఏ పాఠశాలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయో లేవో తెలుసుకోవడం కష్టంతో కూడుకున్న పని అని, జిల్లా విద్య శాఖ అధికారి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఆయా మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ అనుమతులు పొందిన ప్రైవేటు పాఠశాలల వివరాలను నోటీస్ బోర్డులో పొందుపరచాలని డీఈఓ ను కోరారు. డిఈఓ స్పందిస్తూ కచ్చితంగా మండల విద్యాశాఖ అధికారులకు సూచన చేస్తానని తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పోషమైన మహేష్, జిల్లా సహా కార్యదర్శులు మారుతి, వేణు, యుఎస్ఎఫ్ఐ నగర నాయకులు బాబురావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి సంగమం వద్ద సీపీ భద్రతా ఏర్పాట్ల పర్యవేక్షణ..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

నిజామాబాదు జిల్లా రెంజల్ మండల పరిధిలోని కందకుర్తి వద్ద గల త్రివేణి సంగమం నది పరివాహక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను నిజామాబాద్ సీపీ సాయి చైతన్య పర్యవేక్షించారు. వర్షాకాలంలో భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ల పరిధిలోని నీటి పరివాహక ప్రాంతాలు, నదులు, కాలువలు ఉన్న ప్రదేశాలకు ప్రజలు మొక్కులు తీర్చుకోవడానికి, స్నానాలు చేయడానికి వస్తుంటారు.ఈ నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆయా ప్రాంతాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఏసీపీలు, సీఐలు,ఎస్ హెచ్ఓలు, ఎస్ఐలకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. కందకుర్తి త్రివేణి సంగమం ఘాట్‌కు తెలంగాణ, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తుంటారని తెలిపారు. త్రివేణి సంగమం నదిలో స్నానం చేయడానికి చాలామంది నది లోపలికి వెళుతుంటారని,ఈత రాకపోవడం వల్ల ప్రమాదవశాత్తు నదిలో మునిగిపోయే అవకాశం ఉందని కమిషనర్ పేర్కొన్నారు.నది పరివాహక ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, రెంజల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓకి పలు సూచనలు చేశారు.త్రివేణి సంగమం వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ఘాట్ల వద్ద ప్రమాదాల నివారణకు బారికేడ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాలకు అటువైపు ఇటువైపు తాడు కట్టి, ఆ తాడు దాటి ఎవరూ ముందుకు వెళ్ళరాదని తెలిపే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాలను సూచించే ఫ్లెక్సీ బోర్డులను తయారు చేసి ఉంచాలని తెలియజేశారు.ఈపర్యవేక్షణలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ బాబు, రెంజల్ ఎస్ఐ.కె. చంద్రమోహన్ లు ఉన్నారు.

## ఎకగ్రీవంగా విడిసి ఎన్నిక.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామ విడిసి నూతనకమిటీని, గ్రామ అన్నికులాల పెద్దమనుషులు, ప్రతి కులానికి ఒకరి చొప్పిన ఎన్నుకొని, వారందరి సమక్షంలో నూతన గ్రామాభివృద్ధి కమిటిని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగోని సంతోష్, కోశాధికారిగా బోడికే శ్రీనివాస్, ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా చింతపురుషోత్తం, పల్లె గంగాధర్, ఆత్రం జగన్, రుద్రంగి గంగాధర్, ముత్యం, నర్సయ్య, కాశిరామ్, రమేష్, ప్రసాద్, కూన రెడ్డి, ప్రకాష్, పోశెట్టి , ప్రశాంత్, ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు గంగోని సంతోష్ మాట్లాడుతూ, మాకమిటి, గ్రామప్రజల సహకారముతో, గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని అన్నారు.

## వికలాంగులుగా పుట్టడం దేవుడిచ్చిన ప్రసాదమే..

**మనో సంకల్పంతో అంగవైకల్యాన్ని జయించాలి**

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




సృష్టి మూలంగా కొందరు వికలాంగులుగా పుట్టడం దేవుడిచ్చిన ప్రసాదమేనని, ఈ విషయంలో తల్లిదండ్రులు ఎవరు నిరాశ చెందవద్దని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఖలీల్ వాడి లోని న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన వికలాంగుల బడిబాట కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వికలాంగుల బడిబాట కార్యక్రమంతో అంగవైకల్యం ఉన్న విద్యార్థులలో, తల్లితండ్రులలో మనో శక్తి పెంపొందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న స్నేహ సొసైటీ నిర్వాహకులను అభినందించారు. అంతేకాకుండా వికలాంగులతో మమేకమైన సందర్భాలలో వారి హావభావాలు ఎంతో తృప్తినిస్తాయని ఉన్నారు. శరీరానికి ఉన్న అంగవైకల్యాన్ని మనో సంకల్పంతో జయించి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్య ఒక్కటే విద్యార్థుల జీవితాలను తీర్చి దిద్దుతుందని అన్నారు. విద్యతో పాటు వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను సాధించిన సుధా చంద్రన్, లూయి బ్రెయిల్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వికలాంగుల జీవితాల్లో భగవంతుడు వెలుగులు నింపాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మాట్లాడి అంగవైకల్యం ఉన్న విద్యార్థులకు సదరం క్యాంపు ఏర్పాటు చేసి వారికీ సర్టిఫికెట్ అందేల చూస్తానని, దాని ద్వారా దివ్యాంగులు ప్రభుత్వ పథకాలు, రాయితీల ప్రయోజనాలను పొందవచ్చని అన్నారు. ప్రభుత్వం నుంచి, తన సొంత ట్రస్ట్ ద్వారా ఎల్లప్పుడూ సహాయసహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తను స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్. జోతి, సీడీపీఓ సౌందర్య, ఆర్ ఎం ఓ డాక్టర్ హుమేర బేగం, స్నేహ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ వీరేషం, చైర్మన్ బాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (19-06-2025)MA_nelgiri main pages (13-02).qxd 6/19/2025 6:27 AM Page 6



# రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దు

**12 లక్షల విలువైన పత్తి మిరప విత్తనాలను సీజ్ చేసిన పోలీసులు**

**ఐదుగురు నిందితులపై కేసు నమోదు**

**నిబంధనలకు విరుద్ధంగా విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జూలూరుపాడు సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ



నిబంధనలకు విరుద్ధంగా గ్రామంలో విత్తనాలను విక్రయిస్తున్న ఐదుగురి ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి సుమారు రూ 12 లక్షల రూపాయల విలువైన పత్తి, మిర్చి, విత్తనాలను స్వాధీనం చేసుకున్న ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలను బుధవారం సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి చంద్రుగొండ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. సుజాతనగర్ గ్రామానికి చెందిన విత్తన షాపు యజమాని నిబంధనలకు విరుద్ధంగా జ్యుడీషియల్ పరిది దాటి చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామ శివారులోని కొంతమంది రైతులకు విత్తనాలు మొబైల్ వాన్ ద్వారా విక్రయిస్తుండగా. సమాచారం అందుకున్న అగ్రికల్చర్ ఏవో జి వినయ్ అట్టి ప్రాంతానికి చేరుకొని అనుమతులు పరిశీలించగా వారి వద్ద ఎలాంటి రసీదులు, అనుమతులు, లేకపోవడంతో వెంటనే పోలీసు వారికి ఫిర్యాదు చేయడంతో వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విత్తనాలను విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులో తీసుకొని. వారి వద్ద నుంచి 105 పత్తి విత్తనాల ప్యాకెట్లు, 1025 మిర్చి విత్తనాల ప్యాకెట్లను, స్వాధీనం చేసుకొవడం జరిగిందన్నారు. విత్తనాల విలువ రూ 12,73,250 అని తెలిపారు. అధిక దిగుబడుల పేరుతో బెండలపాడు గ్రామానికి చెందిన కారం అన్వేష్, ఎనుక వీరభద్రం వీరి ఇరువురు సుజాతనగర్ గ్రామానికి చెందిన భూక్య శివ నాయక్, బానోతు సాయి దుర్గాప్రసాద్, భూక్య యోగా నంద్, లు వ్యవసాయ సీజన్ ను దృష్టిలో పెట్టుకొని రైతుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో మొబైల్ వ్యాన్ ద్వారా విత్తనాలు విక్రయాయిస్తున్నారన్నారు. ఏవో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురుపై కేసు నమోదు చేసి. విత్తనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. రైతులు కూడా దళారులను నమ్మి నకిలీ విత్తనాలను కొనుగోలు చేయవద్దన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు అనుమతులు ఉన్న షాపుల్లోనే విత్తనాలు ఎరువులను కొనుగోలు చేయాలన్నారు అలాగే కొనుగోలు చేసిన వాటికి సంబంధించిన బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తీసుకున్న బిల్లులు పంట చేతుకొచ్చేంత వరకు భద్రంగా దాచుకోవాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా విత్తనాలు విక్రయిస్తామని వస్తే వెంటనే అగ్రికల్చర్ వారికి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలన్నారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ పోలీస్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామాల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్ స్పెక్టర్ శివరామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ, కానిస్టేబుల్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్య మైన విద్య

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందించబడును అని జిల్లా విద్యాశాఖాధి ఎస్.రాజు అన్నారు . బుధవారం బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల (బాయ్స్) ను ఆకస్మికముగా తనిఖీ చేసి విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పుస్తకాలు ,నోటుబుక్స్, దుస్తులు పంపిణిచేయడంజరిగింది ,ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోంచుకొని జీవితములో ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు .ఈ కార్యక్రమములో స్థానిక మండల విద్యాధికారి పి. నాగేశవర్రావు ,పాఠశాల ప్రాడోనోపాధ్యాయు రాలు జి.సంతోషి ,వై.సత్యనారాయణ, ఎస్. అంబ్యానాయక్ ,సురేందర్ , కే ,హరిశ ,సుజాత ,గంగాజమున ,సంగీత విద్యార్థులు, పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) ప్రతినిధుల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణ రెడ్డిని కోరారు. జిల్లా కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించగా బుధవారం టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయనను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఇండ్లు, ఇళ్ల స్థలాల అంశంపై జర్నలిస్ట్ నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏం. భాస్కర్ ఏ. రామచందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని ఆయా మండలాలు, జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు సుదీర్ఘకాలంగా ఇండ్లు, ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో బతికీడుస్తున్న జర్నలిస్టులకు అద్దెలు ఆర్థిక భారంగా మారుతున్నాయని వివరించారు. జర్నలిస్టుల కోసం గతంలో గుండారం శివారులో స్థల పరిశీలన జరిగినా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని వాపోయారు. ఈ అంశంపై కలెక్టర్ టీ. వినయ్ కృష్ణరెడ్డి సానుకూలంగా స్పందించారు. ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు తన వంతుగా కృషి చేస్తానని హామీనిచ్చారు. ఇళ్ల స్థలాల పంపిణీలో సాంకేతిక, రాజకీయ సమస్యలు లేకుండా పరిష్కారం లభించేలా చొరవ చూపుతానన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. వెంకటేశ్, రాష్ట్ర కమిటీ సభ్యులు అనిత, పరమేశ్వర్, ప్రతినిధులు మధు, రాజు, నరేష్, వినీష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక..

**ప్రమాదాల భారిన వాహనదారులు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రం శివారులోని సాటాపూర్ గేటు వద్ద నిజామాబాద్ - బోధన్ ప్రధాన రహదారిపై పేరుకుపోయిన ఇసుక ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ప్రమాదకరంగా మారింది. వర్షాల కారణంగా రోడ్డుపై పేరుకుపోయిన ఇసుక వల్ల వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు.వర్షాల వల్ల గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో ఇసుక పేరుకుపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి.ముఖ్యంగా రాత్రి వేళల్లో,ఇసుక స్పష్టంగా కనిపించకపోవడంతో ద్విచక్ర, వాహన దారులు స్కిడ్ అయి కిందపడి తీవ్ర గాయాల పాలవుతున్నారు.ఇప్పటికే పలువురు వాహనదారులు ఈ ఇసుక కారణంగా ఆసుపత్రి పాలయ్యారు.ఇది నిత్యం రద్దీగా ఉండే ప్రధాన రహదారి కావడంతో, ఇసుక వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం మరింత ఎక్కువగా ఉంది. సంబంధిత రోడ్లు, భవనాల శాఖ అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుపై పేరుకు పోయిన ఇసుకను తొలగించి, వాహనదారులకు సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో, మరింత పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



## ఆర్ఎంపీపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**కుట్రలో భాగంగానే దాడి జరిగింది**

**మీడియా సమావేశంలో జిల్లా ఆర్ఎంపి, పిఎంపిల నాయకుల వెల్లడి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఆర్ఎంపీ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, తమ డిమాండ్ల సాధన కోసం చేపట్టిన ర్యాలీలో జరిగిన దాడి సంఘటన కుట్రలో భాగమేనని ఆర్.ఎం.పి, పి.ఎం.పి ల నాయకులు ఆరోపించారు. బుధవారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన శాంతియుతంగా నిర్వహిస్తున్నా ర్యాలీలో జరిగిన సంఘటన తమకు ఆందోళన కలిగించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా 429 జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు శిక్షణ కల్పించి వైద్యులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీ, పిఏంపిలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమలోని ఐక్యతను చూసి ఒర్వలేని కొందరు శాంతియుతంగా చేస్తున్న ర్యాలీని భగ్నం చేసేందుకు కుట్రపూరితంగా కొందరు నాయకులు మహిళను రెచ్చగొట్టి తమ పైకి ఉసిగొల్పారని ఆరోపించారు. డిచ్ పల్లి మండల కేంద్రంలో ఆర్ఎంపీ వైద్యుడుగా కొనసాగుతున్న అశోక్ పై మహిళ దాడి చేయడం హేయమైన చర్యఅని, తాము ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తామంతా డాక్టర్ అశోక్ కు మద్దతుగా జిల్లా సీపీకి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో బోధన్ ఆర్ఎంపీ, పిఏంపిల అధ్యక్షుడు రాజా గోపాల్ చారి, ఆర్మూర్ శ్రీనివాస్, చందు, సాయిలు, ఖలీల్, అజార్, మోస్రా గంగారెడ్డి, బొద్దుల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ కలెక్టరేట్



జిల్లాలో చేపట్టే రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి అనవసర జాప్యానికి తావు లేకుండా భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ వీసీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ల విస్తరణ, రైల్వే పనులు, నీటి పారుదల, జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన తదితర వాటికి అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా కలెక్టర్ బుధవారం సమీక్ష నిర్వహిం చారు. నిర్దేశిత పనుల కోసం అవసరమైన స్థల సేకరణకై ఇప్పటివరకు తీసుకున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, భూసేకరణపై పెండింగ్ లో ఉన్న అప్పీల్ లను వేగంగా పరిష్కరించాలని అన్నారు. వారం అనంతరం భూసేకరణపై మళ్ళీ సమీక్ష చేస్తామని, స్పష్టమైన ప్రగతి కనిపించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మెప్మా పీ.డీ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాగంటి గోపీనాథ్‌కు నివాళులు అర్పించిన బీగాల గణేష్ గుప్తా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

హైదరాబాదులోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ అధ్యక్షుడు దివంగత మాగంటి గోపీనాథ్ దశదినకర్మకు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బిగాల గణేష్ గుప్తా తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ పార్టీ ఎన్నారై గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల ఉన్నారు.

## నాట్యరాజ బిరుదు అందుకున్న విజయ్ స్కూల్ విద్యార్థులకు అభినందనలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విజయ్ హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థులు నాట్యరాజ బిరుదు అందుకున్నట్లు పాఠశాల కర స్పాండెంట్ వి. ప్రభాదేవి తెలిపారు. సిరాజ్ డాన్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరా బాదులోని రవీంద్ర భారతి వేదికగా భారతీయ కళావైభవ నృత్యోత్సవం 2025 నిర్వహించారు. ఇందులో రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రంలో కళాకారులు ప్రాతినిధ్యం వహించగా ఈ నృత్య ఉత్సవంలో విజయ్ హైస్కూల్లో 3వ తరగతి చదువుతున్న సాయి కీర్తన, 4వ తరగతి చదువుతున్న సాయి ప్రసన్న పాల్గొని అద్భుత ప్రతిభను ప్రదర్శించి నాట్యరాజ బిరుదు తోపాటు జ్ఞాపికలు, ప్రశంస పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో విజయ్ హై స్కూల్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అమృతలత చేతుల మీదుగా సాయికీర్తన, సాయి ప్రసన్న లను ప్రశంసించారు.

## వికలాంగులతో మమేకమైన ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి స్థితిగతులను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా అడిగి తెలుసుకున్నారు. స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో స్థానిక న్యూ అంబేద్కర్ భవన్లో వికలాంగుల బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ధన్పాల్ ముందుగా ఆడిటోరియం ప్రవేశ ద్వారం వద్దనే వికలాంగుల ఎదుర్కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వారితో మమేకమై పరిస్థితిలను ఆసక్తిగా విన్నారు. తన వంతు బాధ్యతగా వారి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని, వికలాంగులని నిరుత్సాహం, నిరాశ చెందవద్దని మన ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా స్నేహ సొసైటీ కార్యదర్శి డాక్టర్ సూరి సిద్దయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

## నోటు పుస్తకాల విక్రయాలకు ప్రత్యేక కౌంటర్ లు

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

నిబంధనల మేరకు నోటు పుస్తకాల విక్రయాలకు పాఠశాలల్లో అవసరమైన కౌంటర్ల ఏర్పాటుకు నోట్ బుక్ ఏజెన్సీలు అనుమతి పొందినట్లు ఎం ఈ ఓ నాగయ్య తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల వద్ద నోటు పుస్తకాలు విక్రయిస్తున్నారన్న ఫిర్యాదు పై ఎంఈఓ స్పందించారు..బోధన్ లో ప్రైవేట్ పాఠశాలల వద్ద నోటు పుస్తకాల విక్రయాలకు కమర్షియల్ టాక్స్ ద్వారా ఏజెన్సీ అనుమతి పొందిందన్నారు.

TIMES OF VARTHA (19-06-2025)MA_nelgiri main pages (13-02).qxd 6/19/2025 6:27 AM Page 7



# ముమ్మరంగా తుంగతుర్తి వంద పడకల ఆస్పత్రి పనులు

## తుంగతుర్తి ప్రజలకు త్వరలో 100 పడకల ఆసుపత్రి సేవలు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఏరియా ఆసుపత్రి భావన నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి ఇక్కడ ఏరియా ఆసుపత్రి లేక ఈ నియోజకవర్గ ప్రజలు దూర ప్రాంతాల్లో ఉన్న సూర్యాపేట ఖమ్మం హైదరాబాద్ వరంగల్ ఆసుపత్రులకు వెళ్లాల్సి వచ్చే తుంగతుర్తిలో ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయితే ఇక్కడ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నియోజకవర్గం లోని తుంగతుర్తి నాగారం అరవపల్లి తిరుమలగిరి నూతనకల్లు మద్దిరాల మండలాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నిదుల మంజూరు ఇలా... గత ప్రభుత్వం ఆసుపత్రి భవన నిర్మాణం కోసం 35 కోట్లు మంజూరు చేయించింది తర్వాత ప్రభుత్వం మారడంతో నూతన ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే మందుల షామిల్ పనులను ప్రారంభించారు. అయితే గ్రౌండ్ లెవెల్ వరకు బిల్డింగ్ పూర్తి కాగానే నిధులు రాక నిర్మాణం ఆగిపోయింది వెంటనే ఎమ్మెల్యే చొరవతో తుంగతుర్తి ఏరియా ఆసుపత్రికి నిధులను ఇవ్వాలని అసెంబ్లీలో గలం ఎత్తారు తక్షణమే నిధులు మంజూరు చేయించగా కాంట్రాక్టర్ పండ్లను వేగవంతం చేశారు ప్రభుత్వం మూడవ అంతస్తు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.నిధులు రావడంలో ఆలస్యం. .ఇప్పటివరకు బిల్డింగ్ నిర్మాణం కోసం కేవలం ఒక కోటి 20 లక్షల రూపాయలు మాత్రమే విడుదల అయ్యాయని ప్రాజెక్టు మేనేజర్ తెలిపారు. మొత్తం మూడు బిల్లులు పెట్టగా కేవలం ఒక బిల్లు డబ్బులు మాత్రమే అందినట్లు పేర్కొన్నారు. ఈనెల చివరి వరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే బిల్డింగ్ నిర్మాణం పనులు ఆపివేస్తామని తెలుపుతున్నారు. తక్షణమే రాజకీయ నాయకులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు మా తుంగతుర్తి నియోజకవర్గం లోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులను విడుదల చేయాలని పలు గ్రామాల ప్రజలు, రోగులు పలు సంఘాల యువకులు మేధావులు కోరుతున్నారు.



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన మాదిగ ఉద్యోగుల సమాఖ్య..

### ప్రమోషన్స్, విద్యా రంగంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మాదిగ ఉద్యోగుల సమాఖ్య నిజామాబాద్ జిల్లా ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాకు నూతనంగా విచ్చేసిన కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్స్, విద్యా రంగంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నూతిపల్లి మారుతి, జాతీయ నాయకులు తెడ్డు గంగారాం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రేణిగుంట నాంపల్లి, సిలుమల సురేష్ పూల గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఎఫ్ నాయకులు సహదేవ్, భూమన్న, సి. హెచ్. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హకీంపేట్ స్పోర్ట్స్ పాఠశాలకు ఎంపికలు..

### వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాంధారి క్రీడా ప్రాంగణంలో బుదవారం రోజు హకింపేట్ క్రీడా పాఠశాలకు ఎంపిక నిర్వహించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడిగా లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండల నలుమూలల నుండి 20 అంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు మాత్రమే అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం తో వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేసి నట్లు ఆయన సూచించారు, మూడవ తరగతి ఉత్తీర్ణత అయి 4 తరగతి లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికలు జరుగుతున్నాయి అని తెలిపారు. జిల్లా స్థాయి ఎంపికలు 23 న జిల్లా కేంద్రాల్లో జరగనున్నాయి అని అన్నారు. ఎంపిక కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీహరి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రంగా వేంకటేశ్వర గౌడ్ వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజ్, సత్యం పాల్గొన్నారు



## బనకచర్లను ఆపేయాలి

### మొదటి పేజీ తరువాయి

ప్రతి సంవత్సరం 3000 టీఎంసీల నీరు వృధాగా గోదావరి నీరు సముద్రంలో కలుస్తున్నదని అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. మూడు వేల టీఎంసీలు వృధాగా పోతున్నాయని మొదట మాట్లాడింది ఆయనేనని చెప్పారు. అపెక్స్ కౌన్సిల్ భేటీలో ఎవరు ఏం మాట్లాడారో అంతా రికార్డు రూపంలో ఉందనీ, రాయలసీమకు గోదావరి జలాల తరలింపుపై చర్చించుకున్నామని అప్పట్లో తెలంగాణ, ఏపీ మంత్రులు మీడియాకు చెప్పారని వివరించారు. గోదావరి-బనకచర్లపై అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళ్లాలని భావిస్తున్నామని తెలిపారు. నీటి ఒప్పందాలపై నిపుణులైన న్యాయవాదులను నియమించు కుంటామనీ, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడుకు నేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తామన్నారు. గోదావరి బనకచర్లను వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని నిర్ణయించామన్నారు. అన్ని పార్టీలను కలుపుకుని పోరాడు తామని తెలిపారు. తెలంగాణకు కృష్ణా జలాల్లో 299 టీఎం సీలు సరిపోతాయని అప్పుడే కేసీఆర్ ఒప్పుకుని సంతకం చేశారని గుర్తు చేశారు. అప్పట్లో కేసీఆర్ చేసిన సంతకం తెలంగా ణకు ప్రతిబంధకంగా మారిందని వివరించారు.

## మంగళ్ పహాడ్‌లో యువతి అదృశ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లాలోని ఎడపల్లి మండలం మంగల్‌పహాడ్ గ్రామానికి చెందిన 25 ఏళ్ల యువతి బంజా మోక్షిత అదృశ్యమయ్యారు.గత శుక్రవారం తన నివాసం నుండి బయటకు వెళ్ళిన మోక్షిత తిరిగి ఇంటికి రాలేదని ఆమె కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై భర్త బంజా మోహన్ ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో వెతికినా మోక్షిత ఆచూకీ లభ్యం కాలేదని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి తెలిపారు.మోక్షిత గురించి ఎవరికైనా ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే ఎడపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

## 21న జరిగే నరసన్న సంతాప సభను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



రైతు నాయకులు, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు కామ్రేడ్ నాయక్ వాడి నరసయ్య సంతాప సభను ఈనెల 21వ తేదీన జిల్లా కేంద్రంలోని ఎన్. ఆర్ భవన్ లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించుతున్నామని జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య తెలిపారు. ఆయన సభకు అధిక సంఖ్యలో ప్రజలు రైతులు ఆయన అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా అర్సపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూమయ్య మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య వక్తగా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వి. కోటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య హాజరవుతున్నారని తెలిపారు. ఈ జిల్లాలో ఎన్నో రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించిన నరసన్న నిజాంసాగర్ ఆయకట్టు రక్షణ ఉద్యమం ఎం సి ఎస్ ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించాలని జరిగిన రైతు ఉద్యమంలో ముందున్నారని వారన్నారు. వారు జరిపిన రైతు ఉద్యమాలను చర్చించుకుని భవిష్యత్ తరాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టే రైతు ఉద్యమాలను చర్చించుకుందాం అని, ఆయనకు నివాళులర్పించుకుందామని అందుకుగాను ఆయన అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో రావాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి డి. బన్నీ, ఉపాధ్యక్షులు బి. సాయిలు, గంగాధర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలతో పశువులను సంరక్షించుకోవాలి

### మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాబురావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ పశువులను సంరక్షించుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బాబురావు అన్నారు. బుధవారం మండలంలోని ముబారక్ నగర్, గూపన్ పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ఉచిత గొంతు వాపు, జబ్బ వాపు నివారణ టీకాలు వేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ వ్యాధి సోకకముందే టీకా వేయించుకొని గేదెలను కాపాడుకోవాలన్నారు. ఒకవేళ వ్యాధి సోకినట్లయితే టీకా వేయించని పక్షంలో అతి త్వరలో ఆ పశువు మృత్యువాత పడే అవకాశం ఉందని సూచించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేస్తున్న ఈ టీకాను రైతులు తమ పాడి పశువులకు వేయించుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా గేదెలు 1327 ఆవులకు 98 టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రమేష్ వి ఎల్ ఓ. డి శ్రీనివాస్, ఎల్ ఎస్ ఏ. నరేష్ వి ఏ. జావిద్, అష్రఫ్, గంగారాం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గోపు మోహన్‌కు దళిత రత్న అవార్డు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన గోపు మోహన్ కు దళిత రత్న అవార్డు దక్కింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నీలకంఠేశ్వర మాల సంఘం అధ్యక్షుడు గోపు మోహన్ కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఆబిట్స్ లో గల సూర్య లోక్ కాంప్లెక్స్ లో ఈ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మాలలపై జరిగిన అన్యాయాలపై, మాల జాతి అభివృద్ధి తదితర అంశాలపై నాయకులు చర్చించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చెరుకు రామచందర్, మాల సంఘాల జేఏసీ కమిటీ వైస్ చైర్మన్ సక్కి గంగాధర్, మందాల భాస్కర్, వీర రాజేశ్వర్, రావుల రాజన్న పాల్గొని దళిత రత్న అవార్డును బహుకరించారు. ఈ సందర్భంగా నీలకంఠేశ్వర మాల సంఘం సభ్యులు బండి పోశెట్టి, గోపు మురళి, ఇతర సభ్యులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.




## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మ చేసుకున్న సంఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన ప్రకారము వివరాలు ఇలాఉన్నాయి. మాక్లూర్ మండలం మామిడి పెల్లి గ్రామానికి చెందిన గంగోని హరీష్, ఈనెల 17న పొలం దగ్గరికి వెళ్లేస్తానని ఇంట్లో చెప్పి, తన బైక్ పై పొలానికి బయలుదేరాడు . చాలాసేపటికి ఇంటికి భోజనానికి రాకపోవడంతో,తనకుమారుడైన హరీష్ కు తండ్రి నారాయణ ఫోన్ చేశాడు. ఫోన్ రింగ్ అయిన తీయకపోవడంతో, పొలం దగ్గరికి వెళ్లి చూడగ, బైక్ మాత్రమే కనిపించిందని, హరీష్ కనిపడలేదని ఈనెల 18 న మళ్లి వెతుగగా, పొలం దగ్గర చెట్టు ఉరి వేసుకొని కనిపించాడని, దీనితో మృతుని తండ్రి నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, పూర్తి వివరాలు తెలియాల్సిందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ఆర్థికేతర అంశాల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావును కోరిన ఎంప్లాయిస్ జేఏసీ, టీఎన్జీవోస్ నాయకులు

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావును రాష్ట్ర సచివాలయం ఆయన చాంబర్ లో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఉద్యోగుల సమస్యలపై నిర్ణయించిన దాని ప్రకారంగా ఆర్థికేతర అంశాల అమలు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కోసం పునర్వ్యవస్థీకరణ కమిటీని వెంటనే వేయాలని కోరారు. ఆర్థిక అంశాల అమల్లో భాగంగా ప్రతినెల 700 కోట్ల పెండింగ్ బిల్లులు ఉద్యోగుల ఖాతాలో జమ చేస్తామని తెలిపిన విషయాన్ని గుర్తు చేస్తూ ఆ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని ప్రతిపాదించారు. సానుకూలంగా స్పందించిన సీ ఎస్ సమస్యలన్నింటి అతి త్వరలో పరిష్కరిస్తామని తెలిపినందుకు టీఎన్జీవో రాష్ట్ర శాఖ పక్షాన కృతజ్ఞతలు తెలిపిన ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఎం. హుస్సేని (ముజీబ్), వీరితోపాటు ఈ సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర సహాధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, కేంద్ర కార్యవర్గ సభ్యులు కొండల్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.



## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా 11 ఏళ్ల మోడీ పాలన..

### బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాస స్వామి యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పేదరిక నిర్మూలనే లక్ష్యంగా 11 ఏళ్ల మోడీ పాలన అని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ అన్నారు. దేశంలో పేదరికం నిర్మూలించి భారతీయులందరి సర్వతో ముఖాభివృద్ధి కోసమే 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వము ఎన్విరామ కృషి చేస్తున్నదని, రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతమైన పథకాల ద్వారా సామాన్య ప్రజలకు అభివృద్ధి ఫలాలను అందించడం కోసం కృషి చేస్తున్నదని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి భారత ప్రజలందరూ తమ మద్దతును తెలుపుతున్నట్టు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని ఆయన వివరించారు. ఓబిసి మోర్చా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు 48వ డివిజన్ ఎల్లమ్మ తల్లి మండలంలోని బీడీ ప్యాకింగ్ కార్మికులతో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఎంతో మంది కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరుతున్నదని, ప్రజలు మరింత అవగాహన పెంచుకొని అర్హత కలిగిన అన్ని పథకాలకు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మెట్టు విజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు పడాల భూపతి, రామచందర్, బంగారు శ్రీనివాస్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
13-06-2025


# దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

**జిల్లా విద్యాశాఖ అధికారి కె. సత్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం రిలయబుల్ ట్రస్టు లాంటి దాతల సహకారంతో ప్రభుత్వ బడులను చదువులమ్మ ఒడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురంలోని జెడ్పి బాలికల బాలుర ఉన్నత పాఠశాలల 340 మంది విద్యార్థులకు రూ 3.50 లక్షల విలువైన స్కూల్ కిట్స్ ను యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కే.సత్యనారాయణ చేతుల మీదుగా రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి,అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతల సహకారంతో ఇంకా అత్యధిక ప్రామాణికమైన విద్యను అందించవచ్చునని అన్నారు.ప్రభుత్వ బడులను చదువులమ్మ ఒడి గా మార్చాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దు పడుతుందని,ఉత్తమ విద్యార్థులు దేశానికి ఎంతో అవసరమని అన్నారు.విద్యార్థులకు విద్యుత్ తో పాటు క్రమశిక్షణ నైతిక విలువలు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు.దాత రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకుల రవిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట మండలంలోని లిలింగంపేట్ సొసైటీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సంగమేశ్వర్, కొయ్య గుడ్డ తండా మాజి సర్పంచ్ రాందాస్ నాయక్,ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత పాలకులు 20 సంవత్సరాలుగా చెయ్యని అభివృద్ధి మదన్ అన్న ఎమ్మెల్యే అయిన 18 నెలలో చేసి చుపియడం జరిగింది అన్నారు. 3500 ఇందిరమ్మ ఇల్లు మంజురు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా 50 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క గ్రామంలో బోర్లు వేసి త్రాగు నీటి సమస్య ను తీర్చారని తెలిపారు. ముఖ్యంగా లింగంపేట మండలంలో భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్ట్ తీసుకుని వచ్చి రైతుల భూ సమస్యలు తీరుస్తున్నారు అని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు కుడా మదన్ మోహన్ గారి కృషితో ముందుకు సాగుతున్నాయి అన్నారు ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమాలో జెడ్పిటి సంతోష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీయొద్దీన్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటీసీ ఎదుల్ పార్టీ సీనియర్ నాయకులు గోకుల్ సాయిరాం, సురాయిపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, పోల్కంపేట్ సర్పంచ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంఘవాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ప్రాజెక్టులోని తిరుమలాపూర్ గ్రామంలో అప్గ్రేడషన్ అంగన్వాడి సెంటర్ ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, బాన్సువాడ అదనప కలెక్టర్ కిరణ్మయి బుధవారం నాడు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి పాఠశాలలో చిన్న పిల్లలు కలెక్టర్ కి సబ్ కలెక్టర్ కి పూలతో స్వాగతం పలకడం జరిగింది. అనంతరం అంగన్వాడి సెంటర్ ను వారు సందర్శించి పిల్లలతో పాటలు పాడించి, అదేవిధంగా బొమ్మలను చూపిస్తూ వాటి పేర్లు చెప్పమని అడగడం జరిగింది. ఈసందర్భంగా అంగన్వాడిసెంటర్లోనివంటశాలను సందర్శించి ఫుడ్ మెనూ అడిగి తెలుసుకోవడం జరిగింది. తర్వాత కొత్తగా వచ్చిన పిల్లలను కలెక్టర్, సబ్ కలెక్టర్ చేతుల మీదుగా అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆ తర్వాత అంగన్వాడి ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఆ తర్వాత అంగన్వాడీ ప్రాంగణంలో గల గ్రౌండ్ , ఆట వస్తువుల గురించి మాట్లాడి వాటిని నిర్మించడానికి కావలసిన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి , జిల్లా విద్యాశాఖ అధికారి , సీడీపీఓ, సూపవైజర్ , మండల అధికారులు, ఎంఈఓ ,ఎంపీడీవో గ్రామ సెక్రటరీ, గ్రామ పెద్దలు, ప్రజలు, పాల్గొనడం, జరిగింది.



## భవిష్యత్తు తరాల పర్యావరణ లక్ష్యంగా విరివిగా మొక్కలు నాటాలి

**ఆక్సిజన్, పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ కోసం ప్రజలు మొక్కలు నాటి సహకరించాలి**

**యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పిలుపు**

టైమ్స్ అఫ్ వార్త - యాదాద్రి

భవిష్యత్తు తరాలకోసం, ప్రకృతి పెంపొందింప చేసుకోవడమే గాక ఆహ్లాదకరమైన వాతావరణంలో భూమిని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని యాదాద్రి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలుకానున్న సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆయన కోరారు. ప్రజలకు ఉపయోగపడే లాంటి మొక్కలను నాటేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని ప్రకృతి కి మారు పేరుగా ఉండాలంటే మనం చెట్లు నాటాలని కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని,చెట్టు నీడ వెలకట్టలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టును నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, మెప్మా రిసోర్స్ పర్సన్స్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను పరిశీలించిన జెసి కలెక్టర్ విక్టర్

**తహసీల్దార్ రేణుక చౌహాన్**

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి





గాంధారి మండలంలోని బుధవారం గుజ్జుల తండా, సోమారం గ్రామాలను జెసి కలెక్టర్ బి. విక్టర్ హాజరై రెవెన్యూ సదస్సులను పరిశీలించినట్లు మండల తాసిల్దార్ అధికారి రేణుక చౌహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భూ సమస్యలు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని చదివినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. భూ సమస్యల వివరాలను పొందుపరిచి వాటికి సంబంధించిన ఆధారాలు జిరాక్స్ పత్రాలను జత చేసి రెవెన్యూ అధికారులకు అందజేయాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరచుకోండి

**తాసిల్దార్ కూరపాటి అనంతరాజు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోయం రఘు**

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

భూభారతి సంబంధించిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగపరచుకోవాలని మండల తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోయం రఘు పిలుపునిచ్చారు. వారు మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో మాట్లాడినారు. ప్రతి ఒక్కరు కూడా దరఖాస్తు చేసుకొని రసీదును పొందవచ్చునని వారు తెలిపారు. వీలున్నంతవరకు సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అవసరమైతే, భూ సర్వేలు కూడా నిర్వహిస్తామని వారు తెలిపారు .భూభారతి చట్టము వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని ,ఏళ్ల తరబడి పరిష్కారంగాని భూ సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని వారు వివరించినారు. కార్యక్రమాల్లో గ్రామ కార్యదర్శి బి చిరంజీవి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు వంకాయలపాటి సత్యనారాయణ,వంకాయలపాటి లచ్చయ్య, తోటకూర వెంకట నరసయ్య, కంభం వీరభద్రం, ఆలస్యం బసవయ్య, ఎల్లంపల్లి సతీష్, నెల్లూరు రమేష్,మద్దినేని వెంకటేశ్వరరావు, ముత్తినేని వెంకటేశ్వరరావు, కందిమల్ల పుల్లయ్య ,అనగాని ఎల్లయ్య, బైరు వెంకటేశ్వర్లు ,ఆలస్యం రవి, నన్నక అప్పారావు, అనగాని వీరయ్య,రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు .



## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన సంస్థాన్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సింగం కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,మునుగోడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా మునుగోడులో ఆయన క్యాంప్ ఆఫీసు నందు రోడ్ల విస్తరణ పనుల గూర్చి ఆయా గ్రామాల ప్రజలతో,ప్రభుత్వ అధికారులతో చర్చలు జరి పారు. ఈ సందర్భంగా సంస్థాన్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సింగం కృష్ణ,ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి మునుగోడు నియోజకవర్గం ఆయన ఆధ్వర్యంలో అత్యంత వేగంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## చెవుల ఆదయ్యకు నివాళులర్పించిన పలువురు నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



గానుగపాడు సహకార సంఘం మాజీ సొసైటీ చైర్మన్ చెవుల ఆదినారాయణ (ఆదయ్య) 75 కు పలు పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం గుండెపోటుతో మృతి చెందిన చెవుల ఆదయ్య ను పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, గానుగపాడు గ్రామంలోని ఆయన నివాసంలో ఉన్న భౌతిక్కాయని సందర్శించి పూల మాలలు వేచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను, అలాగే అతని చిన్న కుమారుడు ప్రస్తుత గానుగపాడు సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు ను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, టిడిపి, సిపిఎం, సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ, పార్టీలకు చెందిన నాయకులు, యాదవ కుల సంఘం నాయకులు, బీసీ కుల సంఘాలకు చెందిన పెద్దలు, ఆయన భౌతికయానికి నివాళులర్పించారు.

## మానసిక సమస్యలతో మహిళ ఆత్మహత్య...

**వీరన్నగుట్టలో విషాదం...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి/ రెంజల్

రెంజల్ మండలంలోని వీరన్నగుట్ట గ్రామానికి చెందిన దండగుల భువనేశ్వరి (40) అనే మహిళ గత కొంతకాలంగా మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆత్మహత్య కు పాల్పడింది. వడ్డెర కులానికి చెందిన భువనేశ్వరి, మంగళవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాత్‌రూమ్‌లోని ఇనుప పైపుకు తాడుతో ఉరివేసుకున్నారు. ఆమె భర్త దండగుల శంకర్, మరికొందరు కలిసి భువనేశ్వరిని ఉరి నుండి దించి వెంటనే నిజామాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే,ఆసుపత్రికి తీసుకెళ్లే మార్గమధ్యంలోనే ఆమె మరణించినట్లు సమాచారం. భువనేశ్వరి మరణం వీరన్నగుట్ట గ్రామంలో విషాదాన్ని నింపింది. మృతదేహాన్ని బోధన్ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. బుధవారం మృతురాలి భర్త శంకర్ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

## పొలం బాట పట్టిన విద్యుత్ అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లి లో విద్యుత్ అధికారులు పొలంబట కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యుత్ ప్రమాదాలపై రైతులకు అవగాహన కల్పించారు, రైతులు తడి చేతులతో స్టార్టర్ బాక్సులు ముట్టుకోకూడదని, ఐరన్ స్టార్టర్ బాక్సులు బదులు ప్లాస్టిక్ స్టార్టర్స్ ను పెట్టుకోవాలని తెలియజేసినట్లు వెల్లడించారు. విద్యుత్ లైన్ మెన్ కూ చెప్పకుండా ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఎలాంటి మరమ్మతులు చెయ్యకూడదని రైతులకూ అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈ నవ్య, మూల మురళీధర్ రెడ్డి, కార్యదర్శి శ్రీకాంత్, గంగన్న అశోక్, పట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరునికి పంచామృతాభిషేకం..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లి రామలింగేశ్వర ఆలయం తృతీయ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ పార్వతి దేవి సమేత రామలింగేశ్వర స్వామికి పంచామృత అభిషే కం, బిల్వ అర్చన పూజ ఆలయ అర్చకులు మధుచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రజలు పాడి పంటలతో అభివృద్ధి చెందాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్ల అర్చకులు తెలిపారు.

## రాజీవ్ యువ వికాసాన్ని నిలిపివేయడం కాంగ్రెస్ చేతకానితనానికి నిదర్శనం..

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న )



గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువకులకు అందిస్తున్నటువంటి సబ్సిడీ రుణాలను పేరు మార్చి రాజీవ్ యువ వికాసంగా ఎంతో గొప్పగా ప్రారంభించి యువకులని ఆఫీసుల చుట్టూ మీ సేవకు చుట్టు తిప్పించి ఊరించి ఊరించి ఉసురుమనిపించారని కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మోసపోయామని తెలుసుకున్నారని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా సరిగా అమలు చేయలేకపోతుందని అన్నారు ఏ మొహం పెట్టుకొని స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని వచ్చే స్థానిక ఎన్నికల్లో యువత రైతులు విద్యార్థులు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, బొంకూరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

TIMES OF VARTHA (19-06-2025)MA_nelgiri main pages (13-02).qxd 6/19/2025 6:27 AM Page 9



# దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

### జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్

గజం శ్రవణ్ నేత




సంస్థాన్ నారాయణపురం: రిలయబుల్ ట్రస్టు లాంటి దాతల సహకారంతో ప్రభుత్వ బడులను చదువులమ్మ ఒడిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ తెలిపారు. హైదరాబాదుకు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం లోని జెడ్పి బాలికల బాలుర ఉన్నత పాఠశాలల 340 మంది విద్యార్థులకు రూ 3.50 లక్షల విలువైన స్కూల్ కిట్స్ ను యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కే సత్యనారాయణ చేతుల మీదుగా రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ తుపాకుల రవి అంద జేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతల సహకారంతో ఇంకా అత్యధిక ప్రామాణికమైన విద్యను అందించవచ్చునని అన్నారు. ప్రభుత్వ బడులను చదువులమ్మ ఒడి గా మార్చాల న్నదే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్దు పడుతుందని, ఉత్తమ విద్యార్థులు దేశానికి ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థులకు విద్యుత్ తో పాటు క్రమశిక్షణ నైతిక విలువలు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. దాత రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తుపాకు ల రవిని శాలువాతో ఘనంగా సన్మానించారు. పేద విద్యార్థుల కు ట్రస్టు సహకారం రవి రిలయబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి తుపాకుల రవి మాట్లాడుతూ, బీదరికంలో ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడమే తమ ట్రస్టు లక్ష్యం అని అన్నారు. తాను మానవసేవయే భగవంతుని సేవగా భావిస్తానని తెలిపారు. క్రమశిక్షణతో, అంకిత భావంతో చదువుకొని రేపటి తరానికి మార్గదర్శకులు కావాలన్నారు. పట్టణ ప్రాంతాలలో కన్నా పల్లెల్లో చదువుతున్న విద్యార్థులకు పట్టుదల ఎక్కువ అని పేర్కొన్నారు. మండల అభివృద్ధి అధికారి కే. ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు విశ్రమించకుండా శ్రమించాలని, చక్కటి జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజల, దాతల సహకారంతో నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వ పాఠశాలలు కృషి చేస్తున్నాయని అన్నారు. సాహితీవేత్త బడుగు శ్రీరాములు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రశ్నించే తత్వమును అలవర్చుకోవా లని, గురువులను గౌరవించాలనీ, దేశభక్తిని అలవర్చుకోవాలని, సౌశీల్యమును పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉష, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యా యురాలు రమాదేవి, ఉదయ, కేజీబీవీ ఎస్ ఓ శివరంజని, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పర్నే శివారెడ్డి, సుక్క సుదర్శన్, ఆముదాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం వివేక్ రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలి..

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉనుకొండ శ్రీధర్ పటేల్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి డివిజన్ ఏరియా కమిటీ మెంబర్ శ్రీధర్ పటేల్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మైన్స్, కార్మిక శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకట స్వామి కి ఆయన కార్యాలయంలో ఉనుకొండ శ్రీధర్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న వెంకటస్వామి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ నా దృష్టికి వచ్చిన కార్మికుల సమస్యల పట్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని అన్నారు.

# తెలంగాణలో అసలైన 'సన్యాసులు' కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావులే

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఫార్ములా ఈ- కార్ రేసులో అడ్డంగా బుక్కైన కేటీఆర్ ఇప్పుడు ఎన్నికేసులైనా పెట్టుకోండి... జైలుకైనా వెళ్లడానికి సిద్ధం అని సిగ్గు లేకుండా కేటిఆర్ అంటున్నారు. ఏసీబీ అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక నీళ్లు నములుతున్నకేటీఆర్! ఫార్ములా రేసు పేరుతో కోట్లు దొబ్బినవ్.. జైలుకు వెళ్లక తప్పదు. నువ్వు ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడివా కేటిఆర్? మీరు అవినీతి చేస్తే, కేసులు వస్తాయ్.. ఇవి లొట్టపీసు కేసులు కావు. ఇప్పుడు బావ-బామ్మర్దులతో కలిసి లొట్టపీసు కేసులకు చుచ్చు పోసుకుంటున్నారు అని ధ్వజమెత్తారు. కేటిఆర్ పేరు ఇకపై లొట్టపీసు కేటిఆర్ అని పిలవాలి అన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ స్కాంలో నేను అడిగాకే అరవింద్ కుమార్ డబ్బులు ట్రాన్స్ఫర్ చేశారని కేటిఆర్ అంటున్నారు. విచారణకు వస్తే చుచ్చు పోసుకుంటున్నారు. ఏసీబీ అధికారులకు సెల్‌ఫోన్లు ఇచ్చి నిజాయితీ నిరూపించుకోవాలి అన్నారు. దోచుకుని దబాయిస్తామంటే కుదరదు కేటీఆర్..కాంగ్రెస్ పార్టీ లేకుంటే మీకు పుట్టగతులే ఉండేవి కావు, కాంగ్రెస్ చేసిన మేలును మరిచారు. తెలంగాణ ప్రజల ధనాన్ని దోచుకున్న దొంగలు మీరు. రేవంత్ రెడ్డి పై వేసిన కేసులన్నీ ఆయన ఒక్కడే ఎదుర్కొన్నాడు. ఇప్పుడు సన్యాసి పరిపాలన సాగిస్తున్నది రేవంత్ రెడ్డి అని కేటిఆర్ వ్యాఖ్యాలు చేస్తున్నారు వాస్తవానికి అసలైన 'సన్యాసులు' కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావులే అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గమైన చర్య, ఇతరుల హక్కులు హరించే ధైర్యం మీకు ఎవరు ఇచ్చారు? 15 రోజుల్లో 618 లీడర్ల ఫోన్లను ట్యాప్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం..! ఇది ప్రజాస్వామ్యమా..? ఇది గోప్యత హక్కుల మీద దాడికాదా..? కేటీఆర్ ..ఇలాంటి చిల్లర పనులు చేయాలని ఆలోచన ఎలా వచ్చింది మీకు? అధికారంలో ఉండగా మీరు చేసింది అభివృద్ధి కాదు ఓటమిని భయపడి రాజకీయ కుట్రలు. తెలంగాణ సమాజం మీ దుర్బుద్ధిని ఎప్పటికీ క్షమించదు. ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పేశారు. 2023 ఎన్నికలకు ముందు దాదాపు 650 మంది సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు ఫోన్లు ట్యాప్ అయ్యాయి. ఫోన్లు ట్యాప్ చేసి ప్రతిపక్ష నేతలు మాత్రమే కాదు..సొంత పార్టీ మహిళల వ్యక్తిగత సంభాషణలు సైతం విన్నారు అని అన్నారు. దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని అధికార దుర్వినియోగానికి కేసీఆర్ ఫ్యామిలీ పాల్పడినట్లుగా దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది అన్నారు. అలాగే కాంగ్రెస్ శ్రేణులు ఎవరైనా నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు వచ్చినప్పుడు, కేవలం కాంగ్రెస్ కండువాలు మాత్ర మే కప్పాలి అని, రామరాజు కాటన్, దేవాలయాల్లో కప్పే కండువాలు రాజకీయ వేదికపై పెట్టొద్దు అని మనది వందేళ్ల చరిత్ర ఉన్న కండువా దాన్ని మనం గౌరవించాలి అని మనపై జరుగుతున్నవి రాజకీయ దాడులే ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేస్తాం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

9 రోజుల్లో 9,000 కోట్ల రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాలో జమ చేసి తీరుతామని డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ఆయన మధిర నియోజకవర్గం బోనకల్ మండలం జానకిపురంలో ఏర్పాటుచేసిన సభలో ప్రసంగించారు. ఈనెల 16న ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతు సోదరులకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తూ వస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు.రాష్ట్రంలో సాగు యోగ్యమైన 1,49,39,11 కోట్ల ఎకరాలకు తొమ్మిది వేల కోట్లు జమ చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అన్నదాతల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్తు, రైతు భరోసా, రైతు బీమా వంటి కార్యక్రమాలతో ప్రతి సంవత్సరం రైతుల కోసం 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం, ఐదు సంవత్సరాల కాలంలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేయనున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. పదేళ్లు పరిపాలించిన వారు వరి వేస్తే ఊరే అన్నారు, మేము వ్యవసాయాన్ని పండుగల మారుస్తున్నాం, సరిగ్గా వానాకాలం సీజన్ ప్రారంభానికి ముందే రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోసా నిధులను జమ చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయాన్ని పండుగలా మార్చి వరి ఉత్పత్తి పెంచి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాం అన్నారు.

# బండి రమేష్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న

### అనంతరం కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలము, భవన నిర్మాణం కొరకు వినతి




టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి

టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలము భవన నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జి బండి రమేష్ ని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గం కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు, యూనియన్ మీటింగులు,సమస్యల గురించి చర్చించు కుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు. అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని,జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని,అలాగే జర్నలిస్టులందరికీ సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు (జివిఆర్), ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, పిడికిడి గోపాల చౌదరి,కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, సుజాత, సభ్యులు శైలజ, అనిల్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ను వీడి హస్తం గూటికి చేరిన నరోత్తమ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బిఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది ఆ పార్టీ సీనియర్ నేత గాదె నరోత్తమ రెడ్డి బుధవారం మధిర క్యాంపు కార్యాలయంలో రాష్ట ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు,ఈ సందర్భంగా నరోత్తం రెడ్డి మాట్లాడుతూ మధిర నియోజకవర్గం రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో పల్లెలు ఆహ్లాదకరంగా మారుతున్నాయని ఆయనకు అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ నీ వీడి కాంగ్రెస్లో చేరినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు. పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ జడ్పీటీసీ సుధీర్ బాబు. శ్రీనిధి విద్యాసంస్థల అధినేత అనిల్ నెహ్రు బ్రహణపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్దప్రోలు సైదులు,మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరావు,బాబు,అచ్చయ,రామ రావు తదితరుల పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్ బి డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులతో సమీక్షించారు.. ముందుగా ఐదో ఫేస్ వద్ద, మలేషియన్ టౌన్షిప్ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యను ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు దృష్టికి తీసుకురాగా ఇరుపక్షాల వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని ఏమైనా ఇబ్బంది ఉన్న ఎడల నన్ను సంప్రదించాలని తగిన నిధులు కేటాయిస్తామని పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.. అనంతరం గత రెండేళ్ల క్రితం 100 పడకల ఆసుపత్రి కొరకు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని పరిశీలించి నిధులు మంజూరైనా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి నిర్మించడం లో జాప్యం వహిస్తున్నారని నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాటి మంత్రి హరీష్ రావు, చేతుల మీదగా ఇక్కడ శంకుస్థాపన చేసుకున్నామని కానీ నేటికీ ఒక్క అంగుళం కూడా పని మొదలుపెట్టలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రమ్య గ్రౌండ్ వద్ద పాఠశాల పనులను పర్యవేక్షించారు.. నిరుపేదలకు ఉపయోగపడే పనులు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అలసత్వానికి ఉదాహరణే ఈ పాఠశాల నిర్మాణ జాప్యం అని ఆవేదన వ్యక్తం చేశారు.. హౌసింగ్ బోర్డ్ నుంచి ఎటువంటి అభ్యంతరం లేకపోయినా పనులు చేపట్టడానికి.. ప్రభుత్వం, కలెక్టర్ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని ..దయచేసి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండి అని వేడుకున్నారు.. అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన అసోసియేషన్ సభ్యులు, అధికారుల సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యులు అందించిన వినతి పత్రాలను స్వీకరించి ఎక్కడికక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యలు పరిష్కరించాలని అలాగే ఇప్పటికే కేపీహెచ్ బి డివిజన్లో అనేక పార్కులు నిర్మించుకున్నామని కొన్ని నిర్వహణ లోపం వల్ల ఓపెన్ జిమ్ము, చిన్నపిల్లలు ఆడుకునే పరికరాలు దెబ్బతిన్నాయని అవి ఎందుకు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించడం లేదని దయచేసి వాటిని కాపాడండి అని అధికారులకు సూచించారు ...ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధక్షులు కృష్ణారెడ్డి, రాజేష్ అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను జెడ్సి అపూర్వ చౌహాన్‌తో కలసి పరిశీలించిన పిఏసి చైర్మన్ గాంధీ

### కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్, డీసీ గంగాధర్, కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు , జీహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్ , పారిశుధ్య విభాగం అధికారులతో కలిసి పాదయాత్ర చేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని దానిలో భాగంగా తీసుకోవా ల్సిన చర్యల పై అధికారులు, కార్పొరేటర్ల తో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగినది అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని, యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారుల ను పిఏసి చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది. నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానార్ గణపతి,ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్ ఏఈ రాజీవ్, ఏఈ శ్రావణి, ఏఈ నిఖిల్, వర్క్ ఇన్స్పెక్టర్లు మహాదేవ్, రవి కుమార్ , గురువా రెడ్డి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు డిఈ జనప్రియ, ఏఈ దయానంద్, ఏడిఈ లైన్స్ మధుకర్ ,ఏఈ కరణ్ కుమార్, స్ట్రీట్ లైట్స్ డిఈ స్వప్న ఏఎంఓహెచ్ శ్రీనివాస్ ,ఎస్ ఆర్ పి నాయక్ , నాయకులు , కార్యకర్తలు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరికో బస్సు.. ఇంటికో దీపం..

మొదటి పేజీ తరువాయి

పాలనలో ఆర్టీసీ తీవ్రంగా నష్టపోయిందని, రవాణా శాఖ మంత్రివర్యులు చేసిన కృషి ఫలితంగా నేడు లాభాల బాట పట్టిందని అన్నారు. లిమహిళలు ఎక్కడికి వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ఆర్టీసీ బస్సులలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 6210 కోట్ల రూపాయలను మహిళల బదులు ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా మధిర పట్టణంలో ఆధునిక వసతులతో బస్టాండ్ నిర్మించేందుకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన రవాణా శాఖ మంత్రికు డిప్యూటీ సీఎం కృతజ్ఞతలు తెలిపారు. డీజిల్ తో నడిచే బస్సుల నుంచి ఎలక్ట్రిక్ బస్సులకు క్రమ పద్ధతిలో ప్రభుత్వం మారుతుందని, మహిళా సంఘాల ద్వారా 600 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు అద్దెకు అప్పగించి వారి ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మధిర పట్టణంలో భవిష్యత్తులో అవసరమైన నూతన బస్సులను ఇక్కడి డ్వాక్రా సంఘాల ద్వారా మాత్రమే కొనుగోలు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ నూతన బస్సు రూట్ లను ప్రతిపాదించాలని అన్నారు. ఆర్టీసీ బస్సు స్టాండ్ లలో రూఫ్ టాప్ పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మధిర పట్టణంలో బస్టాండ్ రికార్డు సమయంలో పూర్తి చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. కార్యక్రమంలో రవాణ, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 1987 లో 4 బస్సులతో ప్రారంభమైన మధిర బస్ స్టాండ్ నేడు 70 బస్సుల స్థాయికి చేరిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో రోజూ రెండు లక్షలకు పైగా ప్రజలు ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేస్తున్నారని, వీరిలో లక్షా 32 వేల మంది మహిళలు ఉంటారని అన్నారు. గ్రామీణ ప్రజలకు లైఫ్ లైన్ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అని, మధిర పట్టణంలో 10 ప్లాట్ ఫాం, వెయిటింగ్ రూమ్, టాయిలెట్స్ వంటి ఇతర సదుపాయాలతో బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. అనంతరం డిప్యూటి సీఎం, మంత్రులు బస్సులను ప్రారంభించి ప్రయాణికుల సీట్లలో కూర్చొనీ కొద్ది దూరం ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహరావు, కరీంనగర్ జోన్ టిజిఎస్ ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలోమన్, ఆర్టీసీ ఇంజనీరింగ్ అసెట్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెరుకుపల్లి వెంకన్న, ఆర్టీసీ ఖమ్మం రీజినల్ మేనేజర్ అజ్మీరా సరిరాం, ఆర్టీసీ చీఫ్ సివిల్ ఇంజనీర్ జోగు భాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.